




Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight


# వజ్ర భారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు

సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక








సంపుటి : 4 సంచిక : 118 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: బుధవారం 30-4-2025 పేజీలు : 12 E-mail:vajrabharathi@gmail.com




## ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన

# 231వ ఎస్ఎల్‌బీసీ సమావేశం

### 2025-2026కు రూ. 6,60,000 కోట్ల క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ

గత సంవత్సరం కంటే 22 శాతం అధికంగా రుణ ప్రణాళిక

రాష్ట్రానికి రూ.వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు వస్తున్నాయి

అండగా నిలవాలని బ్యాంకర్లకు సూచన

ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు చేయూతనివ్వాలి : ముఖ్యమంత్రి

అమరావతి, ఏప్రిల్ 29: (వజ్ర భారతి తెలుగు దినపత్రిక శ్రీనివాస్ బట్రా) చ్చే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని... ఓవైపు స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే... మరోవైపు 2029 కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలని, 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని మంగళవారం సచివాలయంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు.

2లో

# ప్రతిష్టాత్మకంగా 'మిస్ వరల్డ్'



ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

నిర్వహణలో లోటుపాట్లు ఉండొద్దని స్పష్టీకరణ

అదనపు డీజీ ర్యాంకు అధికారి ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు

పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

2017లో ఇవాంకా ట్రంప్ హైదరాబాద్ పర్యటనలో విధులు చేపట్టిన వారి సేవలూ వినియోగం

హైదరాబాద్: తెలంగాణ వేదికగా మే 10 నుంచి జరగనున్న ప్రపంచ సుందరి (మిస్ వరల్డ్%-%2025) అందాల పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని.. లోటుపాట్లులేకుండా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన ప్రపంచ సుందరి పోటీలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పోటీల్లో పాల్గొనేందుకు విదేశాల నుంచి వచ్చే సుందరీమణులు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులకు ఇబ్బందిలేని రీతిలో ఏర్పాట్లు ఉండాలని సీఎం ఆదేశించారు.విమానాశ్రయం, పోటీలు జరిగే వేదికలు, ప్రతినిధులు బస చేసే హోటళ్ల వద్ద



## పాకిస్థాన్‌పై ప్రేమ ఎక్కువైతే అక్కడికే వెళ్లిపోండి

సూడో సెక్యులరిస్టులు ఏదో మాట్లాడుతున్నారు

కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోం

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతా ఏకమవ్వాలి

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిలుపు

అమరావతి: 'కశ్మీర్‌లో పర్యాటకుల్ని ఉగ్రవాదులు అతి క్రూరంగా కాల్చి చంపారు. హిందువా.. ముస్లిమా.. అని అడిగి మరీ తూటాలు దింపారు. స్వయంగా బాధితులే ఈ విషయం చెబుతోంటే దేశంలోనే ఉంటూ కొందరు అలా జరగలేదంటున్నారు.

మిగతా 2లో

## అధ్యక్షుడి కోసం..

# నిరీక్షణ తప్పదా?

రాష్ట్ర బీజేపీ సారథి ఎంపికకు మరికొన్ని రోజులు పట్టే చాన్స్

కశ్మీర్‌లో ఉగ్రదాడితో పార్టీ అగ్ర నాయకత్వం దృష్టంతా అటే..

జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కూడా పెండింగ్‌లోనే..



హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికకు ఇంకా కొన్నిరోజులు సమయం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. తెలంగాణ అధ్యక్షుడితో పాటు ఏపీ తదితర రాష్ట్రాల అధ్యక్షులు అలాగే, జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండగా..ఎప్పటికప్పుడు వాయిదా పడుతోంది. తాజాగా కశ్మీర్‌లో ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఈ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. పహల్గాంలో 28 మంది పర్యాటకులు చనిపోవడం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని.. పాలనా పరంగా, రాజకీయంగానూ కుదిపేసింది. ప్రభుత్వంలో, పార్టీలో కీలకమైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పూర్తిగా..



2లో

## అక్షయ తృతీయ వ్యాపారం.. రూ.16,000 కోట్లు!



## రాజకీయ ప్రేరేపిత చర్చ

ఆ నివేదికను అడ్డుపెట్టుకుని ఉత్తమ్ రాజకీయం చేస్తున్నారు

మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజం

ఎన్డీఎస్ఏ బిల్లును గతంలోఉత్తమ్ వ్యతిరేకించారు..



## సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ సంచలన నిర్ణయం

'పహల్గాం'కు త్వరలో దీటైన జవాబు

ఎప్పుడు, ఎలాగన్నది వారిష్టమని స్పష్టీకరణ

# లక్ష ఎకరాల్లో అరకు కాఫీ పెంపకానికి చర్యలు

గిరిజన ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.1300 కోట్లతో అభివృద్ధి పనులు

గిరిజన ప్రాంతాల్లో 1000 కోట్ల రూ.లతో రహదారుల అభివృద్ధి

1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి వసతి కల్పించేందుకు కృషి

1100 అంగన్వాడీ కేంద్రాల్లో 53 కోట్ల రూ.లతో తాగునీటి సౌకర్యం

ఐటిడిఏల్లో ఒక్కొక్కటి కోటి రూ.ల ఖర్చుతో 6 గిరిజన బజారులు ఏర్పాటు చర్యలు

ప్రతి గిరిజన అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక కంటెయినర్ ఆసుపత్రి

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి

2లో



## పాక్ విమానాలకు నో ఎంట్రీ

పాక్ నౌకలపైనా ఆంక్షలు విధించాలని యోజన

# ప్రతిష్టాత్మకంగా 'మిస్ వరల్డ్'

(మొదటి పేజీ తరువాయి)

కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక కట్టడాలను వారు సందర్శించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమాల పర్యవేక్షణకు విభాగాలవారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. వచ్చే నెల 4న మరోసారి సమీక్షిస్తానని.. ఆలోగా పనులన్నీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, డీజీపీ జితేందర్‌తోపాటు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు, సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, మరికొందరు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న మొత్తం 120 దేశాల ప్రతినిధులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. వారు ఎయిర్‌పోర్టులో దిగినప్పటి నుంచి బస చేసే హోటళ్లు, పోటీల వేదిక ప్రాంతం వరకు ప్రభుత్వం మూడంచెల భద్రత కల్పించనున్నట్లు తెలిసింది. మొత్తం భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణను అదనపు డీజీ ర్యాంకులో ఉన్న ఓ సీనియర్ ఐపీఎస్ అధికారికి అప్పగించారు. ఆయన నేతృత్వంలో ఇప్పటికే భద్రతా ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో విదేశీ అతిథుల భద్రత విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ 2017లో హైదరాబాద్ పర్యటన సందర్భంగా భద్రతా విధులు నిర్వహించిన, అంతర్జాతీయ సదస్సులకు భద్రతా విధులు చేపట్టిన అనుభవంగల అధికారులు, సిబ్బందిని మిస్ వరల్డ్%-%2025 భద్రతా ఏర్పాట్లలో భాగస్వాములను చేస్తున్నట్లు సమాచారం. కాగా, మే 31న జరిగే ఫైనల్స్‌లో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా భేటీ కానున్నారు.

# పాకిస్థాన్‌పై ప్రేమ ఎక్కువైతే అక్కడికే వెళ్లిపోండి

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశంలో ఉంటూనే సూడో సెక్యులరిస్టులు పాకిస్థాన్‌పై ప్రేమ చూపిస్తున్నారు. అలాంటి వాళ్లు ఈ దేశాన్ని వదిలి పాకిస్థాన్‌కు వెళ్లిపోండి' అని జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్సీలు ఇలా మాట్లాడుతున్నారని.. వారిలో దక్షిణాది నాయకులూ ఉన్నారన్నారు. పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా అంతా ఏకమై దేశ నాయకత్వానికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఒక కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం పహల్గాం మృతులకు సంతాప సభ నిర్వహించారు. మృతుల్లో జనసేన క్రియాశీల కార్యకర్త మధుసూదన్‌రావు ఉండటంతో ఆయన కుటుంబానికి పవన్ కల్యాణ్ రూ.50 లక్షలు పార్టీ తరపున విరాళం ప్రకటించారు. 'ఎక్కడో కశ్మీర్‌లో జరిగింది కదా మనకేంటి అనుకోకూడదు. హైదరాబాద్ గోకుల్ చాట్‌కు వెళ్లిన వారు ఉగ్రదాడిలో చనిపోయారు. లుంబినీ పార్కులో సేద తీరేందుకు వెళ్లినవారూ ప్రాణాలు విడిచారు. ఉగ్రవాద పంజా అందరిపైనా ఉంటుంది. సరిహద్దుల్లో ఏం జరిగినా ఆ ప్రకంపనలు దేశమంతటా ఉంటాయి. సరిహద్దుల నిర్వహణ చాలా క్లిష్టమైన పని. మన పొలం గట్టు జరిపారంటేనే పోరాడతాం. అలాంటిది దేశ సరిహద్దులు దాటి వచ్చి ఇలా చేస్తే ఊరుకోవాలా? కశ్మీర్ ఎప్పటికీ భారతదేశంలో అంతర్భాగమే. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ఉండాలంటే అంతా ఏకమై ప్రధానికి అండగా నిలవాలి' అని పవన్ కల్యాణ్ అన్నారు.

# అధ్యక్షుడి కోసం.. నిరీక్షణ తప్పదా?

పహల్గాం ఉగ్రదాడి తదనంతరం పరిణామాలపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ నేపథ్యంలో పార్టీ సంస్థాగత అంశాలు, రాజకీయపరమైన విషయాలను ఇప్పట్లో పట్టించుకునే అవకాశం లేదని, కొత్త జాతీయ అధ్యక్షుడి విషయంలో మరి కొంతకాలం వేచిచూడక తప్పదని బీజేపీ నేతలు అంటున్నారు. జాతీయ అధ్యక్షుడి ఎన్నికతో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక కూడా ముడిపడి ఉన్నందున, రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కూడా ఆలస్యం అవుతుందని చెబుతున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరు నియమితులైనా సంస్థాగతంగా, రాజకీయంగానూ కొన్ని సమస్యలను ఎదుర్కోక తప్పదనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమౌతోంది. ఈ బాధ్యతలు చేపట్టగానే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో ఎన్నికల ప్రక్రియపైనే పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాల్సి ఉంటుందని అంటున్నారు. పార్టీలో గ్రూపులు పెరగడంతో.. సొంత ముద్రతో క్యాడర్‌ను తమ వైపు తిప్పుకోవడమూ సవాళ్ళతో కూడుకున్నదేననే చెబుతున్నారు.

# రాజకీయ ప్రేరేపిత చర్య

హైదరాబాద్: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదికను అడ్డు పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎన్‌డీఎస్ఏ నివేదిక రాజకీయ ప్రేరేపిత చర్య. 2024 మే 1 వరకు ఎన్‌డీఎస్ఏ సిఫారసులు ఇవ్వకపోవడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉంది. రిపోర్టు ఇచ్చిన తర్వాత మరమ్మతులు చేయకపోవడం మరో కుట్ర. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేడిగడ్డ ప్రాజెక్టును కూల్చివేసే కుట్ర చేశాయి. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై ఎన్డీఎస్ఏ నివేదికను ఈడీ, సీబీఐ తరహాలో వాడుతున్నారు..' అని ఆయన ధ్వజమెత్తారు. గతంలో ఎన్డీఎస్ఏ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ తరపున ఉత్తమ్ వ్యతిరేకించారని చెప్పారు. గతంలో ఆయన కు ఎన్డీఎస్ఏ తప్పుగా కన్పించిందని, ఇప్పుడు అదే ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక..ఆయనకు భగవద్గీతలా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు.

# పాక్ విమానాలకు నో ఎంట్రీ

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌పై మరిన్ని కఠిన ఆంక్షలను భారత ప్రభుత్వం సిద్ధమవుతోంది. తమ గగన తలం గుండా పాకిస్తానీ ఎయిర్‌లైన్స్ విమానాలు ప్రయాణించకుండా నిషేధం విధించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. భారత గగనతలాన్ని మూసివేస్తే పాకిస్తాన్ విమానాలకు ప్రయాణం మరింత భారమవుతుంది. సింగపూర్, మలేషియా వంటి ఆగ్నేయ ఆసియా దేశాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి చైనా లేదా శ్రీలంక మీదుగా ప్రయాణించాల్సి ఉంటుంది. మరోవైపు పాకిస్తాన్ నౌకలపైనా ఆంక్షలు అమల్లోకి వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. భారత ఓడరేవుల్లో పాకిస్తాన్ నౌకలకు ఎలాంటి అనుమతి ఇవ్వకూడదని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. భారత ప్రాదేశిక జలాల్లో ప్రవేశానికి సైతం అనుమతి ఉండబోదు. ఇండియా విమానాలు ప్రయాణించకుండా తమ గగనతలాన్ని పాక్ ప్రభుత్వం గత వారం మూసి వేసిన సంగతి తెలిసిందే.

# ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 231వ ఎస్ఎల్‌బీసీ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి, 2025-26 లక్ష్యాలను నిర్దేశించారు. నూరు శాతం లక్ష్యాలను అధిగమించి దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు ముఖ్యమంత్రి బ్యాంకర్లను అభినందించారు. సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 'ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు.

**ఆర్థిక మద్దతుకే ఎస్ఎల్‌బీసీ సమావేశాలు:**

తాను ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా తరచూ ఎస్ఎల్‌బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం... రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని... కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని... ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగ ఆధారిత రాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయరంగానికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

**బ్యాంకుల సహకారంతోనే పురోగతి**

డిమాండ్‌కు తగ్గట్టుగా ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈలు, అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా పేదరికం నిర్మూలించేలా జీరోపావర్టీ-పీ4 అమలు చేసి అసమానతలు తొలిగించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టికి, మౌలిక సదుపాయాల కల్పనకు పీపీపీ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధి మా విధానం**

విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అలాగే అమరావతి భవిష్యత్ అవకాశాలకు వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, మత్స్యకారులు మధ్యవర్తుల ప్రమేయంతో నష్టపోతున్నారని... వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని దీనికి బ్యాంకర్ల మద్దతు అవసరమన్నారు.

**అన్నివర్గాలకు విరివిగా రుణాలు**

ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న ముఖ్యమంత్రి ఆశయం మేరకు క్రెడిట్ ప్లాన్ అమలు చేస్తున్నామని... ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ముఖ్యమంత్రికి బ్యాంకర్ల తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఎడ్యుకేషన్, హౌసింగ్ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.

లక్ష్యాన్ని మించి క్రెడిట్ ప్లాన్ అమలు

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు లక్ష్యం పెట్టుకోగా, లక్ష్యాన్ని అధిగమించి రూ.6,83,672 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. ఇది లక్ష్యంలో 127 శాతం వృద్ధి. ఇందులో ప్రయారిటీ సెక్టార్‌కు రూ.4,14,824 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్‌కు రూ.2,68,848 కోట్లు అందించాయి.

**వ్యవసాయరంగం**

గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వరకు చూస్తే క్రెడిట్ ప్లాన్ రూ.2,64,000 కోట్లు లక్ష్యం కాగా, అంతకు మించి రూ.3,07,089 కోట్లు బ్యాంకులు అందించాయి. ఇది లక్ష్యంలో 116 శాతం వృద్ధి. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు అందించాయి.

**ఎంఎస్ఎంఈలు**

అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఎంఎస్ఎంఈ రంగాలకు ఈసారి భారీఎత్తున్న క్రెడిట్ ప్లాన్ అమలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం మొత్తం రూ.87,000 కోట్ల లక్ష్యానికి గాను... రూ.95,620 కోట్లు ఇచ్చాయి. ఇది లక్ష్యంలో 110 శాతం వృద్ధి. ఇందులో మైక్రో ఎంట్రప్రైజెస్‌కు రూ.49,552 కోట్లు, స్మాల్ ఎంట్రప్రైజెస్‌కు రూ.27,632 కోట్లు, మీడియం ఎంట్రప్రైజెస్‌కు రూ.18,138 కోట్లు, ఇతర వాటికి రూ.298 కోట్లు అందించాయి.

**వృద్ధి శాతం తగ్గడంపై ప్రశ్నించిన ఆర్థిక మంత్రి**

మరోవైపు క్రెడిట్ ప్లాన్ అమలులో ప్రతీ ఏటా వృద్ధి రేటు పడిపోవడంపై బ్యాంకర్లను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. 2021-22 సంవత్సరంలో లక్ష్యంలో వృద్ధి 133 శాతం, 2022-23లో 163 శాతం, 2023-24లో 138 శాతం ఉండగా... 2024-25లో లక్ష్యంలో వృద్ధి 127 శాతమే ఉండటంపై వివరణ అడిగారు.

**2025-2026 క్రెడిట్ ప్లాన్ ఇలా**

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 22 శాతం అధికంగా రూ.6,60,000 కోట్లకు లక్ష్యాన్ని పెంచారు. ఇందులో వ్యవసాయ రంగం లక్ష్యం రూ.3.06,000 కోట్లు, ఎంఎస్ఎంఈ రూ.1,28,000 కోట్లు ఉంది. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ.4,58,000 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,02,000 కోట్లు లక్ష్యంగా నిర్దేశించారు.

# లక్ష ఎకరాల్లో అరకు కాఫీ పెంపకానికి చర్యలు

అమరావతి,29 ఏప్రిల్: (వజ్ర భారతి బ్యూరో శ్రీనివాస్ బత్రా) రాష్ట్రంలో ఈకూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక ఇప్పటి వరకూ గిరిజన ప్రాంతాల్లో 1300 కోట్ల రూ.లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకు కాఫీని లక్ష ఎకరాల్లో సాగు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి జరుగుతోందని తెలిపారు.ఇప్పటికే పార్లమెంట్ భవనంలోను,రాష్ట్ర అసెంబ్లీ భవనంలోను అరకు కాఫీ ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా విస్తృత ప్రచారం కావించడం జరిగిందని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలను పూర్తిగా నివారించేందుకు 1000 కోట్ల రూ.లతో మారుమూల ప్రాంతాలన్నిటికీ మెరుగైన రహదార్లను అందుబాటులోకి తేనున్నట్టు పేర్కొన్నారు.అదే విధంగా 1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యాన్ని కల్పించడంతో పాటు,156 కోట్ల రూ.లతో పలు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తేనున్నట్టు చెప్పారు. గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి దోహదపడే తాగు,సాగునీరు,రహదార్లు,విద్య,వైద్య సౌకర్యాలపై అధికదృష్టి సారించడం జరిగిందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.గత ప్రభుత్వం సకాలంలో యుసిలను కేంద్రానికి పంపక పోడవంతో కేంద్రం నుండి నిధులు మంజూరు కాక ఆయా పనులన్నీ పెండింగ్లో ఉండేవని ఈకూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక కేంద్రంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవడం ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున నిధులను తెచ్చుకో గలుగుతున్నామని అన్నారు.ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అరకు, పాడేరులకు 550 కోట్ల రూ.ల కేంద్ర నిధులను మంజూరు చేయించారని ఆనిధులతో ఆనియోజకవర్గాల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల కల్పనకు కృష్ జరుగుతోందన్నారు. వివిధ రకాల గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే లక్ష్యంలో భాగంగా 6 ఐటిడిఏల పరిధిలో 6 ఒక్కొక్కటి కోటి రూ.ల వ్యంతో సంచార గిరి బజారులను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.అదే విధంగా గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజల వైద్య సేవలకై ప్రతి గిరిజన అసెంబ్లీ నియోజకవర్గానికి



ఒక కంటెయినర్ ఆసుపత్రిని అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు.65 రకాల మందులతో కూడిన ఈకంటెయినర్ ఆసుపత్రుల ద్వారా ఆసుపత్రులు అందుబాటులో లేని గిరిజన ప్రాంతాల్లో వీటి ద్వారా వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

**రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత:మంత్రి సంధ్యారాణి**

రాష్ట్రంలో మహిళా శిశు సంమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని గత 10 నెలల్లో 1100 అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు.అదే విధంగా రాష్ట్రంలో 1100 అంగన్వాడీ కేంద్రాల్లో 53 కోట్ల రూ.లతో పౌష్టికాహారం,తాగునీరు,మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.నాణ్యమైన కోడిగ్రుడ్లు, చిక్కీలు,పాలు అందించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సాయంతో మినీ అంగన్ వాడీలను మెయిన్ అంగ్వాడీలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన వాతావరణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు 9,246 మరుగుదొడ్లు మరియు 11,403 తాగునీటి సౌకర్యాల నిర్మాణాల కోసం 52.68 కోట్లు విడుదల చేయడమైందని తెలిపారు.422 అంగన్వాడి కార్యకర్తలు మరియు 1130 అంగన్వాడి ఆయాల పోస్టులు భర్తీ చేయడం జరిగిందని చెప్పారు.అంతేగాక గిరిజన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు గిరిజన గర్భిణీ వసతి గృహాలను కూడా అందుబాటులోకి తెస్తున్నట్టు తెలిపారు.10.5 కోట్ల రూ.ల వ్యయంతో 35 బర్త్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.ఇప్పటికే మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రులను పున:ప్రారంభించడం జరిగిందన్నారు.వేధింపులకు గురయ్యే మహిళలకు పూర్తిగా అండగా నిలిచేందుకు జిల్లాకు ఒకటి వంతున 26 వన్ స్టాప్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చామని మంత్రి సంధ్యారాణి వివరించారు.

# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ప్రధాని మోదీ

'పహల్గాం'కు త్వరలో దీటైన జవాబు... ఎప్పుడు, ఎక్కడ, ఎలాగన్నది వారిష్టం బలగాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉగ్రవాదాన్ని అంతం చేసి తీరాల్సిందే దేశమంతా అదే కోరుతోందన్న ప్రధాని సీడీఎస్, త్రివిధ దళాధిపతులతో భేటీ పాల్గొన్న రాజ్‌నాథ్, ఎన్ఎస్ఏ దోవల్ ఎన్ఎస్జీ చీఫ్‌తో హోం కార్యదర్శి భేటీ పాల్గొన్న బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ చీఫ్‌లు సరిహద్దుల్లో కొనసాగిన పాక్ కాల్పులు

ఉగ్రవాదంపై పోరాటంలో జవాన్లు పూర్తి స్వేచ్ఛగా వ్యవహరించవచ్చు. సొంతంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఉగ్ర ముష్కరులకు, వారి సూత్రధారులకు చెప్పబోయే గుణపాఠం దాయాది జన్మలో మర్చిపోలేని రీతిలో ఉండాలి. ప్రతీకారానికి వేళైంది. ఉగ్ర వేటకు రంగం సిద్ధమైంది. ఈ దిశగా మంగళవారం రోజంతా కీల క పరిణామాలు చోటుచేసుకున్నాయి. 'పహల్గాం' కు దీటుగా బదులిచ్చేందుకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తూ ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు, రక్షణ మంత్రి సమక్షంలో త్రివిధ దళాధిపతులతో ఆయన సమావేశమయ్యారు. "మీ సామర్థ్యంపై పూర్తి విశ్వాసముంది. 'పహల్గాం' ముష్కరులకు, వారి సూత్రధారుల కు ఎప్పుడు, ఎక్కడ, ఎలా బదులిస్తారో మీ ఇష్టం" అంటూ ఫుల్ పవర్స్ ఇచ్చేశారు. మరోవైపు ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా మోదీతో సమావేశమయ్యారు. పహల్గాం ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన ఎన్ఎస్జీ చీఫ్‌తో కేంద్ర హోం శాఖ కార్యదర్శి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ, అస్సాం రైఫిల్స్ తదితర కీలక దళాల చీఫ్‌లు కూడా భేటీలో పాల్గొన్నారు. ఈ దిశగా మరిన్ని కీలక పరిణామాలు బుధవారం చోటు చేసుకోనున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం దాకా భద్రత, రాజకీయ, ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీలతో మోదీ వరుస భేటీలు, ఆపై కేంద్ర కేబినెట్ భేటీ జరగనున్నాయి. దాయాదికి బుద్ధి చెప్పేందుకు రంగాలవారీగా తీసుకోవాల్సిన చర్యలను నిర్ణయించి ఆమోదముద్ర వేస్తారని తెలుస్తోంది. న్యూఢిల్లీ: 'పహల్గాం' ముష్కరులకు, వెనకుండి వారిని నడిపిస్తున్న దాయాది దేశానికి మర్చిపోలేని గుణపాఠం చెప్పేందుకు పూర్తిస్థాయిలో రంగం సిద్ధమవుతోంది.

# అక్షయ తృతీయ వ్యాపారం.. రూ.16,000 కోట్లు!

దిల్లీ: అక్షయ తృతీయ రోజున (బుధవారం) దేశీయ ఆభరణాల విపణిలో రూ.16,000 కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (కెయిట్) అంచనా వేస్తోంది. పసిడి, వెండి ధరలు బాగా పెరిగినందున, తక్కువ పరిమాణంలో అయినా కొనుగోళ్లకు ప్రజలు ముందుకొస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. గతేడాది అక్షయ తృతీయ రోజున 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.73,500 ఉండగా.. ప్రస్తుతం రూ.1 లక్ష సమీపంలో ఉంది. వెండి కిలో ధర కూడా రూ.86,000 నుంచి ప్రస్తుతం రూ.99,800కు పెరిగింది. 'సాధారణంగా అక్షయ తృతీయ రోజున బంగారం, వెండి అమ్మకాలు పెరుగుతాయి. అయితే ధరలు బాగా పెరగడం వల్ల ఈఏడాది వినియోగదారు గిరాకీపై ప్రభావం పడొచ్చ'ని ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ ఫెడరేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా తెలిపారు. ఈ అక్షయ తృతీయ రోజున దాదాపు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4000 కోట్ల విలువైన 40 టన్నుల వెండి అమ్మకాలు నమోదుకావచ్చని ఆయన అంచనా వేశారు. మొత్తంగా రూ.16,000 కోట్ల మేర వ్యాపారం జరగొచ్చని తెలిపారు. పసిడి, వెండి అధిక ధరల కారణంగా వినియోగదారు కొనుగోలు సెంటిమెంట్ నెమ్మదించొచ్చని తెలిపారు.

# ఖండవల్లి చారిటబుల్ ట్రస్ట్ లో ఇటీవల టెన్త్ క్లాస్ మండలంలోనే ప్రధమ , ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు ఆత్మీయ సన్మానం





**పెనుమంట్ర , వజ్రభారతి, ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఖండవల్లి చారిటబుల్ ట్రస్ట్ లో ఇటీవల టెన్త్ క్లాస్ మండలంలోనే ప్రధమ , ద్వితీయ స్థానం సాధించిన వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ మార్టేరు స్టూడెంట్స్ ను ముఖ్య అతిథిగా విచ్చేసిన బద్దిరెడ్డి శ్రీనివాస్ ట్రస్ట్ ఫౌండర్ అయిన సత్తి సుబ్బన్న రెడ్డి ట్రస్ట్ ట్రెజరర్ సత్తి సత్యనారాయణ రెడ్డి ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా చిరు సత్కారం చేశారు . ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ లో ఉచిత కుట్టు మిషన్ , జ్యూట్ బ్యాగ్ శిక్షణలో తర్ఫీదు పొందిన వారిచే తయారు చేయబడిన హ్యాండ్ బ్యాగ్స్ , పర్సులను మెమొంటోలను, సిహెచ్ ప్రణిత 589 మండలములో మొదటి స్థానం కె సింధు భవిత 582 రెండో స్థానం సాధించినందుకు సత్కరించారు. వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ గుడిమెట్ల రామారెడ్డి ని అభినందించారు .ముఖ్య అతిథి బదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఫస్టు అండ్ సెకండ్ స్థానాలు సాధించిన వారిని అభినందిస్తూ వివేకానంద రెడ్డి స్కూలు స్టాఫు అంతా నిబద్ధత పనిచేయడం వలన ఈ ఘనత సాధించారని తెలిపారు. ఖండవల్ల కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సత్తి సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యుడు జి రామారెడ్డి , వివేకానంద స్కూల్ డైరెక్టర్ గా పిల్లలను ఎంతో ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లడానికి కృషి చేయడం మా ట్రస్ట్ సభ్యులు చాలా ఆనందిస్తున్నామని తెలియజేశారు . స్కూల్ కరస్పాండెంట్ జి రామారెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసి వివేకానంద స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత అందరికీ ఫస్ట్ క్లాస్లు రావడం ఆనందదాయకమని తెలియజేసారు . ఈ ఫలితాలు మా యాజమాన్యం టీచర్లపై ఇంకా బాధ్యత పెరిగిందని విద్యభివృద్ధికి ఇంకా కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతో పాటుగా జ్యూట్ బ్యాగ్ టీచర్ తులసి, కుట్టుమిషన్ టీచర్ భవ్య, భవాని, కళ్యాణి, నాగ వరలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారావు ఫౌండేషన్ 30 సిమెంట్ బస్తాలు వితరణ

**పోడూరు. ఏప్రియల్ 29. వజ్రభారతి ప్రతినిధి( కొట్టి రామం ):** పోడూరు మండలం పెనుమదం పెదపేట కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్లాబ్ నిర్మాణానికి ధర్మారావు ఫౌండేషన్ 30 సిమెంట్ బస్తాలను అందజేయడం జరిగింది. ఆ కాలనీ పెద్దలు, యువత అంబేద్కర్ విగ్రహానికి స్లాబ్ నిర్మాణం చేపడుతున్న విషయాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లి సహాయం చేయమని కోరారు. స్పందించిన మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ తరపున 30 సిమెంట్ బస్తాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఫౌండేషన్ సభ్యులు మంగళవారం 30 సిమెంట్ బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత పెద్దలు మంత్రి రామానాయుడుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రావూరి అప్పారావు పీతల శ్రీను మేడిశెట్టి కేశవ పెనుమాదం గ్రామ సర్పంచ్ తానేటి బాబురావు ఎంపీటీసీ మానేపల్లి శ్రీధర్ గ్రామ కూటమి నాయకులు దేవరపు దొరబాబు కడలి ఆంజనేయులు బోసు పాముల నాగరాజు గెద్దాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ వాసుల ఆహ్లాదానికి, ఆరోగ్యానికి దోహదపడే పలు ప్రాజెక్టులను దాతల సహకారంతోనే...



**కాళ్ళ , వజ్రభారతి,ఏప్రిల్ 29, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యం అంతమైన వాతావరణాన్ని కల్పించే దిశగా అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేయడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కాళ్ల మండలం పెద్దమిరం యూత్ క్లబ్ రోడ్ సాయిబాబా గుడి శివారు ప్రాంతంలో ఉన్న లే అవుట్ లకు నిబంధనల ప్రకారం వదిలిన 10 శాతం ఖాళీ స్థలాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. గ్రామ సర్వేయర్ కిషోర్ ఏఏ ప్రాంతాల్లో ఎంతెంత విస్తీర్ణం ఖాళీ స్థలాలు ఉన్నాయో జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణ వాసుల ఆహ్లాదానికి, ఆరోగ్యానికి దోహదపడే పలు ప్రాజెక్టులను దాతల సహకారంతో చేపట్టడం జరిగిందని పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ పనులు పూర్తి అయితే పార్కులు, వాకింగ్ ట్రాక్స్, జిమ్ ఏరియా, గ్రీనరీ అభివృద్ధి, ఫౌంటెన్ లు, పాత బస్టాండ్ పునర్నిర్మాణం, బస్ స్టాప్ లు, తదితరాలు అందుబాటులో వస్తాయని, తద్వారా పట్టణ ప్రజలకు ఆరోగ్యం, ఆహ్లాదం, సౌకర్యవంతమైన జీవన శైలి సమకూరుతుందన్నారు. అలాగే మిగిలిన మండలాల్లో కూడా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ప్రజలకు ఉపయోగపడే పార్కులు, వాకింగ్ ట్రాక్స్, ఆట స్థలాలు, తదితర అభివృద్ధి పనులు లక్ష్యంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో కాళ్ల తహసిల్దార్ జి.సుందర్ సింగ్, ఎంపీడీవో డాక్టర్ బి.స్వాతి, ఇఓపిఆర్డి ఎం.వి భాస్కరరావు, గ్రామ సర్వేయర్ కిషోర్, పంచాయతీ సెక్రటరీ నాగేంద్ర, సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ నాగేంద్ర కుమార్, తదితరులు ఉన్నారు.

## యర్రవరంలో రీ సర్వే ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ కె శ్రీ రమణి



ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 29: కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో భూ రీ సర్వే ప్రక్రియను పెద్దాపురం ఆర్డీవో కె శ్రీ రమణి పరిశీలించారు. మొత్తం 11 టీంల పని విధానాన్ని స్థానిక ఎమ్మార్వోను అడిగి తెలుసుకున్నారు. విలేజ్ సరిహద్దులు,11 బ్లాక్ ల సరిహద్దు పాయింట్ల వివరాలు పరిశీలించారు. సర్వే జరిగే ప్రదేశాలలో ప్రభుత్వ భూములను గుర్తించే దిశలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ పి ఓ ఎల్ ఆర్ ను పరిశీలించారు. రెవిన్యూ అధికారులు అందరూ రైతులకు అందుబాటులో ఉంటూ రీ సర్వే పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎమ్మార్వో కుశరాజు, రీ సర్వే డిటి సంధ్య,ఆర్ ఐ పొన్నాలు,వీఆర్వోలు మణికంఠ,అప్పారావు,శ్రీను, సత్యారావు,రమణ, సర్వేయర్లు సత్యనారాయణ, దుర్గాప్రసాద్,తదితర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## చిట్టబ్బాయి కి ఘన నివాళి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు ఏప్రిల్. 29:** అమలాపురం మాజీ శాసనసభ్యులు వైసిపి పార్టీ ఉమ్మడి మాజీ జిల్లా అధ్యక్షులు దివంగత కుడిపూడి చిట్టబ్బాయి నాలుగో వర్ధంతి కార్యక్రమం అమలాపురం హై స్కూల్ సెంటర్ వద్ద నిర్వహించారు. అనంతరం గడియార స్తంభం సెంటర్ లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన కుటుంబ సభ్యులు ర్యాలీగా వచ్చి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైసీపీ పార్టీ అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అన్ని వర్గాల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి చిట్టబ్బాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు. వైసిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, మాజీ శాసన సభ్యురాలు పాముల రాజేశ్వరి దేవి,రెడ్డి సత్య నాగేంద్ర మణి, చిట్టబ్బాయి కుమారుడు భరత్ భూషణ్, కోడలు శైలజ, వైసిపి నాయకులు పీకే రావు, కుడిపూడి భాగ్యలక్ష్మి, నల్లా విష్ణు,ఒంటెద్దు వెంకన్న నాయుడు,మోటూరి సత్యం ,కుంచె రమణారావు, ఇళ్ల శేషారావు,పందిరి శ్రీహరి, గుత్తుల చిరంజీవి,కేత భాను తేజ, కర్రీ రాఘవులు,గుత్తుల రాజు,మట్టపర్తి మీరా సాహెబ్ శెట్టి,విత్తనాల శేఖర్,వాసంశెట్టి పెదబాబు,కాంద్రేకుల గోపి, మట్టపర్తి సత్యమోహన్ రాయుడు షణ్ముఖ,చింత రామకృష్ణ,రాయుడు వి.వి.సత్యనారాయణ, జక్కంపూడి కిరణ్, కోడూరి దుర్గాప్రసాద్,పందిరి సుబ్బరాజు,పుత్రేవు చందు,పోలమూరి ప్రవీణ్, నూలు రమేష్,కోరుమిల్లి అనంత్,విత్తనాల మూర్తి, కముజు రమణ,దొమ్మేటి జయరాం,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం ద్వారా కొఠాలపర్రు నూతన చెరువు పనులు ప్రారంభించిన ఎంపీడీఓ టి సూర్యనారాయణ మూర్తి

**పెనుగొండ , వజ్రభారతి, ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** కొఠాలపర్రులో ఉపాధి హామీ పథకం ద్వారా నూతన చెరువు త్రవ్వక పనులు ప్రారంభించినట్లు ఎంపీడీఓ టి సూర్యనారాయణ మూర్తి అన్నారు. మంగళవారం ఉపాధి హామీ పనుల్లో భాగంగా నూతన చెరువు త్రవ్వక పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ 3 ఎకరాల. 40 సెంట్లు విస్తీర్ణంలో 20 వేల పని దినాలకు , రూ 10 లక్షలతో చేస్తున్నట్టు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివరాం , ఉప సర్పంచ్ కడలి దుర్గ , టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ్ , నాయకులు ఆకుల ప్రసాద్ , పెచ్చెట్టి శ్రీనివాస్ ,ఏలూరి నామ్మళ్ వాక్ , మానేపల్లి శ్రీనివాస్ , వార్డు సభ్యులు , ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ 12 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి ..

ఎంపిడిఓ టి సూర్యనారాయణ మూర్తి



**పెనుగొండ , వజ్రభారతి, ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఎట్టి పరిస్థితిలోను జూన్ 12 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపిడిఓ టి సూర్యనారాయణ మూర్తి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ నిర్మాణాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో రివ్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ మండలంలో 429 మందికి గృహనిర్మాణాల్లో 220 మందికి పూర్తి అవుతున్నాయని తెలిపారు. అదే విధంగా అదనంగా 114 మందికి లబ్ధిదారులలో 21 మందికి నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ ప్రసాద్ , హౌసింగ్ ఏఈ లక్ష్మణ్ , ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కష్టాలకు విముక్తి ..

ప్రజాభిప్రాయం మేరకు వాటర్ ట్యాంక్ నిర్మాణం

వజ్రభారతి దినపత్రికలో ప్రచురితమైన శీర్షికకు స్పందన

కదిలొచ్చిన పాలకులు ... అధికారులు ..



**వీరవాసరం , వజ్రభారతి, ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఎట్టకేలకు మడుగుపోలవరం ప్రజలకు త్రాగునీటి కష్టాల నుంచి విముక్తి పొందారు. వజ్రభారతి దినపత్రికలో ప్రచురితమైన "త్రాగునీరు అందించండి మహా ప్రభో ఈనెల 24వ తేదీన వెలువడిన శీర్షికకు మంగళవారం అధికారులు పాలకులు కదిలొచ్చారు . గ్రామ సర్పంచ్ బొణం వెంకట పరమేశ్వరరావు ఆధ్వర్యంలో త్రాగునీటి సమస్య పరిష్కారం గురించి ప్రజల మనోభావాలు , అభిప్రాయ సేకరణ గురించి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలను నుంచి వచ్చిన సలహాలు సూచనలు మేరకు సచివాలయం వెనుక ఉన్న స్థలంలో నిర్మాణం చేసేందుకు అధికారులు, నాయకులతో చర్చలు జరిపి ఆమోదించడం జరిగింది . వెంటనే నిర్మాణం జరిగే స్థలం నమూనాను పరిశీలించి నిర్మాణం చేసేందుకు సన్నాహాలు చేసినందుకు ప్రజల సమక్షంలో నాయకులు , పాలకులు ముందుకు సాగారు. ట్యాంక్ నిర్మాణ విషయంలో సర్పంచి, పాలకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని వెంటనే పనులు వేగవంతం చేయాలని పాలకుల నాయకులు సూచించారు. నిర్మాణానికి కావాల్సిన సదుపాయాలు సమకూర్చుకునేందుకు అత్యవసర సమావేశం తీర్మానించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడీఓ బివివి అప్పారావు , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కనకారావు, పంచాయతీ కార్యదర్శి పెచ్చెట్టి మురళి , ఉప సర్పంచ్ జొన్నల రాధాకృష్ణ , ఎంపీటీసీ అంగర కుటుంబరావు , మాజీ ఎంపీపీ వీరవల్లి చంద్రశేఖర్, కొణితివాడ మాజీ సర్పంచ్ యరకరాజు వెంకట సుబ్రహ్మణ్యం (చినబాబు), రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ కమిటీ డైరెక్టర్ , జనసేన మండల ఉపాధ్యక్షుడు యరకరాజు సత్య హరిహర రాజు (హరిబాబు), జనసేన మండల కమిటీ నాయకులు బోణం శ్రీనివాసరావు , గ్రామ జనసేన అధ్యక్షుడు బోణం నవీన్ , గ్రామ పెద్దలు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికను స్వర్గధామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

భీమవరం , వజ్రభారతి, ఏప్రిల్ 29, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : భీమవరం పట్టణంలోని స్మశానవాటికను స్వర్గధామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని భీమవరం మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గునుపూడి, బలుసుమూడి స్మశాన వాటికల అభివృద్ధి, మహిళల కోసం ప్రత్యేకంగా పింక్ టాయిలెట్ల నిర్మాణాలపై మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణంలోని గునుపూడి స్మశాన వాటిక అభివృద్ధి పనులను అత్యంత నాణ్యతతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో రూపుదిద్దాలన్నారు. గునుపూడి స్మశాన వాటిక సుమారు 1.9 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, దీని అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.56 లక్షల మంజూరు చేసి, వివిధ పనులకు టెండర్లు పిలిచి పూర్తి చేయడం జరిగిందని, త్వరలోనే పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీ స్థలంలో లాన్ అభివృద్ధి పరచడం, పాత్ వే కు ఇరువైపులా అందమైన మొక్కలను పెంచడం, లాన్ ను నీటితో తడపడానికి స్ప్రింక్లర్లను, పాత్ వే మొక్కలకు డ్రిప్ సిస్టంను అమర్చాలన్నారు. ఈ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ క్రిమేషన్ కు 6 ప్లాట్ ఫామ్స్ ను గ్యాస్ లేదా విద్యుత్ తో నిర్మాణం, పెద్ద శివుని బొమ్మ, వెయిటింగ్ హాల్, షవర్లు, అస్థికలు భద్రపరిచే గది తదితర పనులు చేపట్టేందుకు అదనంగా సుమారు రూ.90 లక్షల వ్యయంతో చేపట్టేందుకు ప్రతిపాదనను సిద్ధం చేయడం జరిగిందని, వీటికి సిఎస్ఆర్ ఫండ్స్ నుండి నిధులను కేటాయించవలసిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మశాన వాటిక పనులను అత్యంత నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, ఎక్కడ రాజీ పడటానికి లేదని తెలిపారు. స్మశాన వాటికలోనికి వెళితే ఆహ్లాదకరమైన పార్కును సందర్శించిన అనుభూతి కలగాలని, ఆ విధంగా పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. అలాగే బలుసు మూడి స్మశాన వాటిక మోక్షధామంలోనికి వెళ్లడానికి ఇరుకైన మార్గం ఉండడం ఇబ్బందిగా ఉందని, ఈ విషయమై మోక్షధామం వెళ్లే దారిలోని ఇరువైపులా స్థలాన్ని సర్వే చేయించాలన్నారు. ఇంకా స్థలం అవసరమైతే టీటీడీ నుండి పొందేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.



**భీమవరం పట్టణంలో పింక్ టాయిలెట్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి..**

కొత్త బస్టాండ్ ఔట్ గేట్ పక్కన పింక్ టాయిలెట్ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి పట్టణంలో మహిళల ప్రత్యేక అవసరాల కోసం పింకు టాయిలెట్ల నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిని అత్యంత నాణ్యతతో, అందంగా నిర్మించి తీర్చిదిద్దాలని తెలిపారు. తణుకు బస్టాండ్ లో కూడా ఇప్పటికే పింక్ టాయిలెట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి ఏ.అప్పారావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ టి.త్రినాధ రావు, డిఇలు, ఏఈలు, పాల్గొన్నారు.



## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ సౌమ్య మైఖేల్

**వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్తిపాడు సిహెచ్సిలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు**

ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి.(ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 29:-మానవతా దృక్పథంతో వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి మంగళవారం వైద్యం నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు,రోగులకు దాహార్తిని తీర్చేందుకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ సౌమ్య మైఖేల్ ప్రారంభించి మీడియాతో మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండలు ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు,రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు.మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా దాతలు సహకరిస్తే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మద్దాల అంజి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ పై ప్రజలకు అవగాహన




ఓడి చెరువు,వజ్ర భారతి ఏప్రిల్ 29:-శ్రీ సత్యసాయి జిల్లా ఓడి చెరువు మండల పరిధిలోని, వీర ఓబనపల్లి గ్రామంలో సివిల్ రైట్స్ పై అధికారులు మంగళవారం గ్రామసభ నిర్వహించారు.స్థానిక సర్పంచ్ శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో, తాసిల్దార్ అనంతాచారి, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ గ్రామస్తులతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్,ఎంపీడీఓ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ప్రత్యేక చట్టాలు, హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రత్యేక చట్టాలపై అధికారులు ప్రజలకు వివరించారు.గ్రామస్తులు మాట్లాడుతూ అంగనవాడి టీచర్ పిల్లల పట్ల విపక్షత చూపుతున్నట్లు, గ్రామ ప్రజలు తెలియజేశారు.అలాగే ఆశావర్కర్ ఎటువంటి ఆరోగ్య సమస్యల గురించి,గ్రామ ప్రజలకు తెలియజేయకపోవడం విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, విఆర్ఓ బాలకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దబాబు,గంగాధర తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు పేదకుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తాయి

**పోడూరు ఇండియన్ బ్యాంకు మేనేజర్ బొంతు దుర్గారావు**

పోడూరు ఏప్రిల్-29. వజ్రభారతి ప్రతినిధి (కొట్టి రామం ) కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన సురక్ష బీమా యోజన,జీవన్ జ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన బీమా పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను ఇస్తాయని పోడూరు ఇండియన్ బ్యాంకు మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు.



పోడూరు మండలం మినిమించిలిపాడులో మంగళవారం ఉపాధి కూలీలు, మెట్లలకు ప్రభుత్వ బీమాలపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ బి. దుర్గారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలను 2015లోనే మొదలు పెట్టినప్పటికీ చాలామంది ప్రజలకు అవగాహన లేక దీనివల్ల లబ్ది పొందలేకపోతున్నారన్నారు. ఈ మూడు పథకాలు పేదలకు వరమని స్పష్టం చేసారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు వయసు కలిగిన వ్యక్తులు రూ. 436 చెల్లించి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో చేరితే వారికి ఏదైనా కారణం చేత మరణం సంభవిస్తే రూ.2 లక్షలు బీమా సొమ్ము నామినీ కి అందించడం జరుగుతుందన్నారు. అదే రకంగా 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలు లోపు కలిగిన వ్యక్తులు 20 రూపాయలు చెల్లించి సురక్ష బీమా యోజన పథకంలో చేరిన యెడల ఏదైనా ప్రమాదం చేత మరణం గానీ అంగవైకల్యం గాని జరిగితే రూ. 2 లక్షలు ప్రమాద బీమా పొందవచ్చునన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఏసుబాబు మాట్లాడుతూ ఈ పథకాలలో చేరలేనివారు అందరూ భాగస్వాములు కావాలని ఉపాధి కూలీలకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ముక్కే ఏసుబాబు, డ్వాక్రా యానిమేటర్ కొడాలి వెంకటలక్ష్మి, ఉపాధి మేస్త్రీలు గొల్ల అచ్చుతాంబ వేమవరపు లక్ష్మీ శాంతకుమారి వేమవరపు వరలక్ష్మి ,బొల్లా మంగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి.(ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 29:- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి పార్టీ ముద్రగడ గిరిబాబు అన్నారు.



కిర్లంపూడి లో మాజీ మంత్రి వైసిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ ముద్రగడ పద్మనాభం నివాసంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జాయింట్ సెక్రటరీగా దాడిశెట్టి సూరాపతిరావు నియమితులైన సందర్భంగా ముద్రగడ గిరిబాబుకు శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ పార్టీలో పదవుల పొందిన ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో కార్యకర్తలు నాయకులు తో మమేకమై పనిచేయాలని సూచించారు.కూటమి టమి పార్టీలపై ఉన్న వ్యతిరేకత ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయక చంద్రబాబు చేతులెత్తేసారు అనే విషయాన్ని గ్రామస్థాయిలో కూటమి నాయకులు పర్యటించినప్పుడు ఎండగట్టాలన్నారు. రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జాయింట్ కార్యదర్శిగా నియమితులైన దాడిశెట్టి సూరాపతిరావు మాట్లాడుతూ పార్టీ పదవికి కృషి చేసిన కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తానని పార్టీకి నా వంతు కష్టపడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామిశెట్టి నాని, సర్పంచ్ ఏపూరి రామారావు, తట్టవర్తి రామన్నదొర, బత్తుల నాగార్జున, వైఎస్ఎంపీపీ బంకు శ్రీను, కొండే శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీడీఓ బివివి అప్పారావు పుట్టినరోజు వేడుక

వీరవాసరం , వజ్రభారతి, ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : ఎంపీడీఓ బివివి అప్పారావు పుట్టినరోజు వేడుకలను మదుగుపోలవరం సర్పంచి బోణం వెంకట పరమేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. త్రాగునీ సమస్య నిమిత్తం గ్రామ సమస్య పరిష్కారం గురించి విచ్చేసిన ఆయన పుట్టిన రోజు వేడుకలు పంచాయతీ కార్యదర్శి పెచ్చెట్టి మురళి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జొన్నల రాధాకృష్ణ, ఎంపీటీసీ అంగర కుటుంబరావు, కొణితివాడ మాజీ సర్పంచ్ యరకరాజు వెంకట సుబ్రహ్మణ్యం రాజు (చినబాబు), మండల జనసేన ఉపాధ్యక్షుడు యరకరాజు సత్య హరిహర రాజు ( హరిబాబు), మాజీ ఎంపీపీ వీరవల్లి చంద్రశేఖర్, వాట్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి.( ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఇంచార్జ్ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 29: సాయి శుభ రెసిడెన్సి లో సర్వసభ్య సమావేశం ఏం ఎల్ ఎన్ జనార్దన్ అధ్యక్షతన జరిగింది సమావేశం నందు జీవీఎస్ హాస్పిటల్ డాక్టర్ రాంగోపాల్ తేజ ఎండీ డి యమ్ (గ్యాస్ట్రో) గలి బ్లేడర్లోఏర్పడిన రాళ్లకు అత్యాధునిక చికిత్స గూర్చి వివరించారు డాక్టర్ ఏ శ్యాంసుందర్ ఎం.ఎస్ ఎం సి హెచ్ (న్యూరో)నరాల వ్యాధుల చికిత్స గూర్చి వివరించారు అనంతరం పెహల్గాం లోజరిగిన ఉగ్రవాదులు చేతిలో అసువులు బాసిన భారతీయుల ఆత్మశాంతికి 2నిముషాలు మౌనం పాటించి నిరసన ర్యాలీ జరిపారు ఈ రాలిలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వి . వి. కృష్ణారావు, ఆర్ శ్యాం కుమార్, సిరికి శ్రీను, వై ఎన్మూర్తి, ఎస్ మురళి, పి లక్ష్మణ చార్యులు, బి నరసింహమూర్తి, పి అప్పారావు, ఏ తమ్మారావు, జె సతీష్, కే శ్రీను, నాగేశ్వరరావు, సుమారు 70 మంది గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## పీఎంపీ లకు ఈ అధునాతన వైద్య విధానాలపై అవగాహన ఎంతగానో సహకరిస్తుంది

**పీఎంపీ జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు**



రాజమండ్రి, వజ్రభారతి, ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి: పీఎంపీలు ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన పొందడం ఎంతో ఉపయోగకరమని పీఎంపీ జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు అన్నారు. మంగళవారం కమ్యూనిటీ పారామెడిక్స్%&%ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాజమండ్రి ఆధ్వర్యంలో హుక్కుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్ నందు మండల అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఖాన్ అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్న రాజమండ్రి కమిటీ ని అభినందిస్తూ ఈ సదస్సులు ప్రజలకు మెరైన వైద్య సేవలందించుటకు ఎంత గానో సహకరిస్తాయని అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మణికంఠ చౌదరి అధునాతన శస్త్రచికిత్స ల గురించి వివరించారు. డాక్టర్ ఆనంద్ చౌదరి అత్యాధునిక రోబో సర్జరీ ట్రీట్మెంట్ గురించి వివరించారు.డాక్టర్ పి ప్రశాంత్ అత్యవసర ట్రామా కేసులలో పీఎంపీలు అందించే చికిత్సలను వివరించారు. డాక్టర్ టి శ్రీదేవి ఊపిరితిత్తుల వ్యాధులపై అవగాహన కల్పించారు. డాక్టర్ ఎమ్ ఆదిత్య జీర్ణాశయ వ్యాధులలో చేయు శస్త్రచికిత్సల గురించి వివరించారు. డాక్టర్ రవితేజ ప్లాస్టిక్ సర్జరీ ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకరించిన హాస్పిటల్ సిఈఓ డాక్టర్ రామరాజు,ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ స్వర్ణ రామ్మోహన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి పి దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్ని, మండల కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు ప్రసాద్ బాబు,ఉపాధ్యక్షులు కెవిఎస్ఎన్ రెడ్డి, ఎ సురేష్ బాబు, కె లక్ష్మీ నారాయణ, ఎమ్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న పీఎంపీలకు వైద్య విజ్ఞాన అవగాహన శిక్షణ సర్టిఫికెట్ లు అందజేశారు. అనంతరం వైద్య నిపుణులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# నడిమిలంకలో కుట్టు మిషన్ శిక్షణ సెంటర్ ప్రారంభోత్సవం: ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు ఏప్రిల్ 29: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి నడిమి లంకలో కుట్టు మిషన్ శిక్షణ సెంటర్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు భారీగా తరలివచ్చి ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా మహిళలను అభివృద్ధి పదంలోకి తీసుకు వెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ముమ్మిడివరం నియోజకవర్గానికి 10 కుట్టు మిషన్ సెంటర్లను తీసుకువచ్చిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మహిళలు సాలువ కప్పి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఎమ్మెల్యే సుబ్బరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగిందని అలాగే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో ప్రతి పథకం అమలు జరగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలు స్కిల్ డెవలప్మెంట్ ఇస్తున్న శిక్షణను నేర్చుకొని కుటుంబాన్ని పోషించటానికి ప్రభుత్వం చేస్తున్న ఈ పథకానికి ప్రతి ఒక్కరూ సహకరించి ముందుకు వెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకి ఎన్నో అభివృద్ధి పథకాలు తీసుకువస్తున్నారని ప్రతి మహిళ ఇచ్చిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని , స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఈ ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి డిజైనింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి మహిళలు సొంతంగా డిజైనింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేస్తుందని బుచ్చిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, రాష్ట్ర మత్స్యకార డైరెక్టర్ నాగిడి నాగేశ్వరరావు, మాజీ మార్కెటింగ్ చైర్మన్ గొల్ల కోటి దొరబాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు, దొమ్మేటి రమణ కుమార్, పొద్దోకు నారాయణరావు, సాగిరాజు సూరిబాబురాజు,ములపర్తి బాలకృష్ణ, గొల్లపల్లి గోపి, కడలి నాగు, అడబాల సతీష్ కుమార్, కట్ట సత్తిబాబు, మాదాల బుజ్జి ,దివి మహాలక్ష్మి, యాళ్ల ఉదయ్, మెండి కమల, బొక్క రుక్మిణి, కుడిపూడి మల్లేశ్వరి, కాశి రామచంద్రరావు, గోరింట శ్రీను రాజు, సరిపెల్ల శ్రీను రాజు, కాశి లాజర్, నీతిపూడి వంశి, గోదాసి గణేష్, నిమ్మకాయల విష్, జగత గోవిందరావు, కుంచె శ్రీను, బూరుగు కళ్యాణ్, చంటి, మరియు అధికారులు కాన్సిస్టెన్సీ కోఆర్డినేటర్ కె గంగాధర్, ఎన్ నరసింహమూర్తి, వార్డు వెల్ఫేర్ సెక్రెటరీ పల్లెపాలెం సచివాలయం సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల ఎన్నికలలో యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ మూడు పోస్టులు

తణుకు , వజ్రభారతి, ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : ఈ దేశంలోనే అత్యంత పేరుగాంచిన ఢిల్లీ లో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జే ఎన్ యు )లో జరిగిన విద్యార్థి సంఘాల ఎన్నికలలో యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ మూడు పోస్టులను గెలుచుకుంది. ఇందులో ప్రధానంగా యూనివర్సిటి అధ్యక్ష పదవిని .ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ ఐ యస్ ఏ) అభ్యర్థి కామ్రేడ్ నితీష్ కుమార్ గెలుపొందారు .వీరికి జిల్లా కమిటీ తరపున హర్షం వ్యక్తం చేస్తున్నామని ఏ ఐ యస్ ఏ. జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి తెలిపారు . మంగళవారం తణుకులో స్థానిక ఎస్ ఎన్ వి టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ విజయాన్ని ఆనందిస్తూ ఏ ఐ యస్ ఏ. నాయకులు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా టి అప్పలస్వామి మాట్లాడుతూ ఈ దేశంలోని అత్యంత పేరుగాంచిన విశ్వవిద్యాలయాల్లో ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రు విశ్వవిద్యాలయం ఒకటని ఈ విశ్వవిద్యాలయం వామపక్ష విద్యార్థి ఉద్యమాలకు పురుటుగడ్డని అలాంటి విశ్వవిద్యాలయంలో గత కొంతకాలంగా వామపక్ష విద్యార్థి సంఘమైన. ఏ ఐ యస్ ఏ. అధ్యక్ష పదవిని కైవసం చేసుకుంటూ వస్తుందని వారు తెలిపారు. అలాగే నిన్న జరిగిన ఎన్నికలలో అధ్యక్ష పదవిని ఐసా నాయకులు కామ్రేడ్ నితీష్ కుమార్ సమీప




బిజెపి అనుబంధం విద్యార్థి సంఘం ఏబివిపి పై గెలుపొందడం చాలా హర్షించదగ్గ పరిణామమని వారు తెలిపారు . మన విద్యావ్యవస్థ నుండి అట్టడుగున ఉన్నవారిని మినహాయించడాన్ని ఈ దేశంలో అత్యుత్తమ ప్రభుత్వ నిధులతో పనిచేసే విశ్వవిద్యాలయాల విద్యార్థులు అంగీకరించబోరని, పాలక బిజెపి ప్రభుత్వానికి ఈ విజయం ఒక సంకేతమని వారు అన్నారు . భారత రాజ్యాంగ ప్రతిష్టను , ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేయాలని చూసే మత ఉన్మాద శక్తుల ఆగడాలకు ఉన్నత విద్యను అభ్యసించే వేలాదిమంది విద్యార్థులు ఈ విజయం ద్వారా ఒక హెచ్చరిక జారీ చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఏం శివ , ఎస్ క్రాంతి, తానేటి బెన్ని , ఎస్ ప్రణిత, ఎస్ వసుందర, జి గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.



# ఒడుగులు శాస్త్రీయంగా మంచిదే

## విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో 35 మంది పిల్లలకు ఉచిత ఒడుగులు కార్యక్రమం

ఓడి చెరువు, వజ్ర భారతి ఏప్రిల్ 29:-మండల కేంద్రంలోని ఫక్రుద్దీన్ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, విజ్ఞాన్ కళాశాల చైర్మన్ ప్రకృద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం పేద ముస్లిం పిల్లలకు ఉచిత ఖత్న(ఒడుగులు) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, కులాల అతీతంగా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒడుగులు చేయించాలంటే,చాలా ఖర్చుతో కూడుకున్న పని అని వారు తెలిపారు. 35 మంది పిల్లలకు ఉచితంగా ఒడుగులు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు.ఆరోగ్యపరంగా ఈ కార్యక్రమం చాలా మంచిదని వివరించారు.ఈ ఖత్న(ఒడుగులు) వలన గర్భాశయ రోగములనుండి విముక్తి పొందవచ్చునని,ఇది చెన్నై లోని రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు.హెచ్.ఐ క్యాన్సర్ ,భయంకరమైన సుఖరోగముల నుండి చెక్కర వ్యాధి గ్రహస్తులై,పురుషులకు వారికి యూనరీ ఇన్ ఫెక్షన్ రోగములనుండి విముక్తి పొందవచ్చు అన్నారు. ఒడుగులు చేసుకున్న వారికి ఫక్రుద్దీన్ నిత్యావసర సరుకులు,మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి సహకరించిన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫక్రుద్దీన్, డాక్టర్ ఖాజాకు, దుశ్యాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాజా,టిడిపి మైనార్టీ నాయకులు నిజాం వలి,సాదిక్ అబ్దుల్ హుస్సేన్, ఆరీఫ్, షాను, , మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత...బోధవ్యాధికి దూరం



**తాడేపల్లిగూడెం, వజ్రభారతి, ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** అనారోగ్య ఉపశమన వస్తు సామాగ్రి పంపిణీ కార్యక్రమము(ఫైలేరియా కీట్స్) మంగళవారం వెంకటరమన్నగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డా. ఎస్. హర్ష ఆధ్వర్యంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు పర్యవేక్షణలో పైలెరియా కీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా .వై.వి.లక్ష్మణరావు మాట్లాడుతూ ఫిలేరియాసిస్ అనేది దోమల ద్వారా వ్యాపించే పరాన్నజీవి సంక్రామ్యత, ఇది శోషణ వ్యవస్థ మరియు చర్మం కింద ఉండే కణజాలంపై ప్రభావం చూపుతుందని తెలిపారు . ఇది ఒక పరాన్నజీవి వలన కలుగుతుందని, అవి మలేరేరియా బాంక్రోఫ్టీ, బోర్జియా మలయి, బోర్జియా టిమోరి. మొదటి రెండు పరాన్నజీవుల వల్ల కలిగే వ్యాధులు భారతదేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ఈ వ్యాధి ఏ వయస్సు సమూహానికి చెందిన లింగాలు , వ్యక్తులు రెండిటినీ ప్రభావితం చేయగలదని తెలిపారు . దోమల ద్వారా సంక్రమణం సంక్రమిస్తుందని తెలిపారు .కిట్ వాడుక గూర్చి చెబుతూ బోదకాలు ఉన్నవాపు పెరగకుండా ఎలివేషన్ పద్దతిలో కాలుని ఉంచడం, ఇతర ఇన్ఫెక్షన్లు రాకుండా ఎంఎం కిట్ లో ఉన్న టబ్ లో చిన్న స్టూల్ ను ఉంచి, దానిపై 45 డిగ్రీల యాంగిల్ లో కాలుని ఉంచాలి.మోకాలు వద్ద నుండి నీటిని వాలుగా పోసి,సోప్ రాసి,ముఖ్యంగా బోదకాలు ముడతలు పడిన చోట, ఇరుకుగా ఉండే భాగాలలో సోప్ బాగా రాయాలని తెలిపారు .నురగ వచ్చేవరకు పై నుండి క్రిందకు రాయాలని , తదుపరి నీటిని పోసి శుభ్రం చేయాలని తెలిపారు.అనంతరం కాటన్ టవల్ తో అద్దుతూ పైనుండి క్రిందకు తుడవాలి.అనంతరం ఆయింట్ మెంట్ రాయాలని తెలిపారు.బోద కాలు సైజ్ బట్టి ప్రతిరోజూ కనీసం ఒక సారైనా ఈ విధంగా చేసుకోవాలి.ఎక్కువ ముడతలు కలిగిఉంటే రోజుకు రెండు సార్లు చేయాలని పెంటపాడు పి. హెచ్. సి. పరిధిలో మొత్తము మంది ఈ వ్యాధి గ్రస్తులకు కీట్స్(టబ్,టవల్,సోప్,ఆయింట్మెంట్,మగ్)పంపిణీ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి శ సూర్యకాంతం ఆరోగ్య వేక్షకులు లక్ష్మణ రావు ఆరోగ్యకార్యదర్శులు సుసాన్న ఆరోగ్య సహాయకులు ఈ కాంతారావు, ఆర్. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మంచి ఉత్పత్తులు తయారు చేయడం ఎంత ముఖ్యమో, మార్కెటింగ్ చేయడానికి ఆకర్షణయంగా ఉంచడం కూడా అంతే ముఖ్యం

భీమవరం , వజ్రభారతి ,ఏప్రిల్ 29, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : మహిళా సమైక్యలు తయారు చేసే తినుబండారాలు, లేసు ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కల్పించే దిశగా అందమైన ప్రింటింగ్ డిజైన్స్ తో బాక్స్ ఐటమ్స్ ను తయారుచేసి అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రింటర్స్ ప్రతినిధులను కోరారు.మంగళవారం వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందమైన ప్రింటింగ్ డిజైన్స్ తో ప్యాకింగ్ ఉత్పత్తులను తయారు చేసేందుకు డి ఆర్ డి ఏ, ఇండస్ట్రీస్ అధికారులు, ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై చర్చించారు. మంచి మంచి ఉత్పత్తులు తయారు చేయడం ఎంత ముఖ్యమో, మార్కెటింగ్ చేయడానికి ఆకర్షణయంగా ఉంచడం కూడా అంతే ముఖ్యమన్నారు. మహిళా సమైక్య సభ్యులు జిల్లాలో తయారు చేసే పూతరేకులు, చాక్లెట్స్, లేస్ ఉత్పత్తులను అందమైన ప్రింటింగ్ డిజైనింగ్ బాక్సుల్లో ఆకర్షణీయంగా పెట్టి అందించడానికి అనువైన ప్యాకింగ్ ఐటమ్స్ ను తయారు చేసి అందించాలని ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులను కోరారు. మీరు తయారు చేసిన ప్యాకింగ్ ఐటమ్స్ లో స్వీట్స్, లేసు ఉత్పత్తులు పెట్టి బహుమతులు, వివాహ వేడుకలు, దీపావళి, సంక్రాంతి వంటి పండగలకు, ఫంక్షన్లకు ఇవ్వడం వల్ల ఆకర్షణీగా ఉండటంతో పాటు ఉత్పత్తుల మార్కెటింగ్ కూడా పెరుగుతుందని తెలిపారు. ఉత్పత్తులకు సరిపడే వివిధ షేపులలో బాక్స్ ఐటమ్స్ ను తయారు చేసి అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, లేస్ పార్క్ మేనేజర్ కుసుమ కుమారి, ఏపీఎంఓలు అమీన్ ఉన్నిసా, నాయుడు, ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత నిర్బంధ ప్రవేశాలకు దరఖాస్థుల స్వీకరణ

పోడూరు:ఏప్రియల్ 29. వజ్రభారతి ప్రతినిధి (కొట్టి రామం )విద్యాహక్కు చట్టంను అనుసరించి 2025-26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒకటో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణకు మే 2 నుండి మే 19వరకు సమయం ఇచ్చినట్లు పోడూరు మండల విద్యాశాఖాధికారులు జి.విజయ కుమార్, జి వి. సూర్యనారాయణలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ప్రాథమిక వివరాలతో సియస్ఇ.ఏపి.జిఓవి.ఇన్ వెబ్ సైట్ లో మాత్రమే అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత చిరునామా ధ్రువీకరణకు దరఖాస్తుదారు తల్లిదండ్రుల ఆధార్, ఓటరు కార్డు, రేషను కార్డు, భూమి హక్కుల పత్రం, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు, పాస్పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, విద్యుత్తు బిల్లు, అద్దె ఒప్పంద పత్రాల్లో ఏదో ఒక గుర్తింపు కార్డు, పిల్లల వయసు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా జాతపర్చాలని వారు తెలిపారు.

# ఉగ్రవాదం అంతం చేయాలి




**ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 29:** పహల్గామ్ దాడిలో మృతుల ఆత్మకు శాంతి కలగాలంటే పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని మంగళవారం స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో ఏలేశ్వరం మండలం మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు. తొలుత ఊరేగింపుగా గ్రామంలో తిరుగుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలి, ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కలగాలి, వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలంటూ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఎండి అధికార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే విభిన్నమతాల భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఏకైక దేశం భారతదేశమని పాకిస్తాన్ ఎన్ని కుట్రలు,, కుతంత్రాలు చేసిన భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీయ లేవని అన్నారు. ఈ విషయంలో పాకిస్తాన్తో యుద్ధానికి సన్నద్ధమైతే ముందు వరసలో మేముంటామని వారన్నారు. మోదీ తీసుకునే నిర్ణయానికైనా రాజకీయాలకతీతంగా ప్రతి భారతీయుడు కట్టుబడి ఉంటాడని వారన్నారు. మా దేశ మతాల మధ్య చిచ్చుపెట్టే ఏ దేశాన్ని అయినా ఎదుర్కోగల సత్తా మాకు ఉందని వారన్నారు. ఇప్పటికే మా దేశం నుండి పాకిస్తాన్ కు వెళ్లే నీటిని నిలుపుదల చేసి పాకిస్తాన్ కు సరైన సమాధానం కేంద్ర ప్రభుత్వం చెప్పిందని, సరిహద్దుల్లో బలగాల మోహరింపు చేసి పాకిస్తాన్ కవ్వింపు చర్యలను ఎండగట్టేందుకు మా సైన్యం సిద్ధంగా ఉందన్నారు. ఇదే కోవలో ప్రతి భారతీయుడు పాకిస్తాన్పై యుద్ధానికి సిద్ధంగా ఉన్నారంటూ వారన్నారు. ఈ కార్యక్రమంలో జెడి మొబైల్స్ ధనబాబు, సాయిదేవి ఎలక్ట్రానిక్స్ చంటిబాబు, లక్ష్మీ మొబైల్స్ ఫణి, అనుమొబైల్స్ రామకృష్ణ, రంగ మొబైల్స్ రంగ, శివ మొబైల్ శివ అలాగే యూనియన్ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా జిల్లాలో ప్రజలకు సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలి

## పెండింగ్ ఫైల్స్ పరిష్కారంపై అధికారులు మరింత శ్రద్ధ చూపాలి

**భీమవరం , వజ్రభారతి ,ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వేసవి వడగాల్పులు, వర్క్ ఫ్రం హెూం, ఈకేవైసి , పీ.జీ.ఆర్.ఎస్, ఆధార్ నమోదు, మిస్సింగ్ సిటిజన్స్, మనమిత్ర, తదితర అంశాలపై మండలాల వారీగా జిల్లా, మున్సిపల్, మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వేసవి కాలం ఎండ తీవ్రత దృష్ట్యా వడగాల్పులు బారిన పడకుండా ఉపాధి హామీ కార్మికులు ఉదయమే పనులు చేయాలన్నారు. జనం రద్దీగా ఉన్న ప్రాంతాలను గుర్తించి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఫ్యాక్టరీలు, షాపులు, వివిధ పని ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని పరిశ్రమలు, అగ్నిమాపక శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలుఎక్కువగా ఎండ సమయంలో బయట తిరగకుండా ఉదయం, సాయంత్రం సమయాల్లో వారి పనులను పూర్తి చేసుకోవాలన్నారు. ఎవరైనా వడ




దెబ్బకు గురి అయితే సత్వరమే చికిత్స అందించి ఆసుపత్రికి తీసుకువెళ్లాలని అన్నారు. జిల్లాలో ఎటువంటి త్రాగునీటి ఎద్దడి లేకుండా సంబంధిత అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు పడే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉంటుందని ప్రజలు చెట్ల కిందకు వెళ్లకుండా సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. పెండింగ్ ఫైల్స్ పై సమీక్షిస్తూ పెండింగ్ ఫైల్స్ పరిష్కారంపై ప్రతివారం సమీక్షిస్తున్న కొన్ని అంశాలలో పురోగతి కనిపించడంలేదని అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు లభించే పౌర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పి.జి.ఆర్.ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని ఫిర్యాదుదారులు సంప్రదించి వారు సంతృప్తి పడే విధంగా సమస్యను పరిష్కరించాలన్నారు. గూగుల్ మీట్ లో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధుల నుండి జగ్గంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థల పరిశీలన చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 29:కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట గ్రామంలో కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కుడ ఆధ్వర్యంలో జగ్గంపేట కోనేటి వద్ద నుండి గోకవరం రోడ్డులోని డిగ్రీ కాలేజీ వరకు మెయిన్ రోడ్డుకు సెంట్రల్ లైటింగ్, సచివాలయం 2 ఎదురుగా వ్యాయామశాల, జగ్గంపేట శివారు కోనేటి చెరువును చిన్నపిల్లల ఆట స్థలం గాను, వాకింగ్ ట్రాక్ గాను అభివృద్ధి చేయడానికి మంగళవారం కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రామారావు తో కలిసి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ స్థల పరిశీలన చేసి ప్రపోజల్స్ పంపించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, నీలం శ్రీను, బోదిరెడ్ల సుబ్బారావు, మారిశెట్టి రాధా, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, కోడూరి రమేష్, బొడ్డేటి సుమన్, పుర్రె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్.వి రైడర్స్ అండ్ ఈవెంట్స్ ను ప్రారంభించిన మురళీరాజు

ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ఎం. రాజశేఖర్) ఏప్రిల్, 29: పత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన నానిపల్లి వెంకన్న( వెంకీ) నూతన ఎన్.వి రైడర్స్ అండ్ ఈవెంట్స్ ను ప్రారంభించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి నాని,నారిరెడ్డి వీరబాబు,సారిపల్లి గోవింద్,కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,పోకనాటి వెంకటేశ్వరరావు,గుమ్మిడి రామకృష్ణ,కోలా సూరిబాబు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల జిల్లా (వజ్ర భారతి)ఏప్రిల్ 29:** బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. మే 2వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమరావతిలో పర్యటించనున్నారని ప్రతి నియోజకవర్గం నుండి జనాభాని తరలించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి పంచాయతీకి ఒక బస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్సులో ఉన్న వారికి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్ని కూడా అధికారులు చూసుకోవాలని సూచించారు. బస్సులో వచ్చేవారికి ముందుగానే తెలియజేయాలని ప్రతి బస్ కి 50 మంది ఉంటారన్నారు. తిరిగి వచ్చేంత వరకు కూడా సంబంధిత అధికారులదే బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## రౌతులపూడిలో ముద్రగడ పర్యటన

### సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ముద్రగడ గిరిబాబు



**రౌతులపూడి వజ్ర భారతీ ప్రతినిధి సలీమ్, ఏప్రియల్ 29 :** రౌతులపూడి లో వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు పర్యటించారు. రౌతులపూడి మండలం రాజవరం గ్రామ మాజీ సర్పంచ్ సోమరౌతు చిట్టిరాజా (జగ్గప్ప దొర) భార్య పెద వెంకయ్యమ్మ (96) మంగళవారం మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. ప్రస్తుతం చిట్టీరాజా కోడలు వెంకట వరలక్ష్మి నరసయమ్మ సర్పంచ్ గా, కుమారుడు తిరుముల వెంకన్న దొర వైసీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. గిరిబాబు పెదవెంకయమ్మ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజవరం గ్రామానికి చిట్టిరాజా కుటుంబ సభ్యులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయుకులు వాసిరెడ్డి భాస్కర్ బాబు, చింతకాయల సత్యనారాయణ, రాపర్తి రామకృష్ణ, సైపురెడ్డి వెంకటరమణ, కోరుప్రోలు దేముడు తదితరులు పాల్గొన్నారు.

## తంటికొండ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ఆహ్వానం

జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 29:- కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గోకవరం మండలం తంటికొండ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూకు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కు ఆహ్వాన పత్రం అందజేసి ఆహ్వానించిన దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, ఆలయ కార్య నిర్వహణ అధికారి వడ్డాది సత్యనారాయణ. ముందుగా ఎమ్మెల్యే నెహ్రూను, నవీన్ లను వేద పండితుల ఆశీర్వాదంతో ఘనంగా సత్కరించి ఆహ్వాన పత్రం, వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అందించి వేద ఆశీర్వాదం ఇచ్చారు. ఈ సందర్భంగా అచ్చన్న దొర మాట్లాడుతూ మే 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా తంటీ కొండ



వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేను, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. శ్రీవారి స్వయంభు పాదం వద్ద ఏడు శనివారాలు నిజపాద సేవ చేసుకున్న వారికి తలచిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం పొందుతున్నారని కావున యావన్మంది భక్తులు ఈ కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరూ నిజపాద పూజ నిర్వహించుకోవాలని అచ్చన్న దొర అన్నారు. ఈ కార్యక్రమంలో నాగం వెంకటపతి, చింతల నాగేశ్వరరావు, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, సప్పిడి పెంటరాజు, నారా రామయ్య, ఆలయ అర్చకులు బృందావనం పణిశర్మ పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్

### పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో క్యాంటీన్ ఏర్పాటు



**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) ఏప్రిల్, 29:-** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ జనసేన నాయకులు ఈరోజు అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు అనంతరం జనసేన నాయకులు మాట్లడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని , నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, టాటా శ్రీను,ఉలిసి ఐ రాజు, సత్తి సోమరాజు, సూరపరెడ్డి నరేష్, రాజనాల శ్రీను,డ్రిల్ మాస్టర్, శ్రీమన్నారాయణ, ఇతరులు పాల్గొన్నారు

## మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర సెంట్రల్ డివిజన్ మాజీ సైనిక ఉపాధ్యక్షులు గురుప్రసాద్

**బాపట్ల జిల్లా (వజ్ర భారతి)ఏప్రిల్ 29:** గిద్దలూరు మాజీ సైనికుల అసోసియేషన్ కు ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించటమే కాకుండా, సెంట్రల్ డివిజన్ కో ఆర్డినేటర్ గా సమర్ధవంతమైన బాధ్యతలు నిర్వహించిన మెకనబోయిన గురు ప్రసాద్ ఈరోజు బాపట్ల లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ను మర్యాదపూర్వకంగా కలిసి సెంట్రల్ డివిజన్ లో మాజీ సైనిక సంక్షేమ సంఘాలు బలోపేతానికి తీసుకోవలసిన నిర్ణయాలు మరియు మాజీ సైనికుల మరియు కుటుంబ సభ్యుల సంక్షేమం గురించి అనుసరించవలసిన పటిష్ఠమైన విధానాలపై చర్చించారు. అనంతరం తన మిత్రులైన డోర్నాల మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ మరియు ప్రముఖ



వ్యాపారవేత్త షేక్ అబ్దుల్ మజీద్ లతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ను దుశ్శాలువాతో సన్మానించారు. సెంట్రల్ డివిజన్ కో ఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క సెంట్రల్ డివిజన్ ఉపాధ్యక్షులు గా నియమింపబడిన తరువాత మొదటిసారి బాపట్ల కు విచ్చేసిన మేకనబోయిన గురుప్రసాద్ ను రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సమక్షంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి ఆధ్వర్యంలో దుశ్శాలువాలతోను మరియు పూలమాలలతోనూ ఘనంగా సన్మానించిన బాపట్ల అసోసియేషన్ మాజీ సైనికులు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు కృష్ణా రావు, అబ్దుల్ రజాక్, రుక్మధర రావు, పూరిబండి సాంబశివరావు, కోకి ధర్మా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేద్దాం

## రాజధాని పునఃనిర్మాణతో అభివృద్ధికి ఊపిరి..వన్యకులక్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ రాజన్



బాపట్ల జిల్లా (వజ్ర భారతి) ఏప్రిల్ 29: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మనందరిదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణంతో అభివృద్ధికి పునాదులు పడనున్నాయని ఆంధ్రప్రదేశ్ వన్యకుల క్షత్రియ చైర్మన్, పర్చూరు నియోజకవర్గ పరిశీలకులు రాజన్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాజధాని అభివృద్ధి పునర్నిర్మాణ శంకుస్థాపన నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన విజయవంతం కోసం పర్చూరు నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది ఈ సందర్భంగా పరిశీలకులు రాజన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం అమరావతి అన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలు రచించారని గుర్తు చేశారు. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో తెలుగు వారంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు. కని విని ఎరుగని రీతిలో రాజధాని నిర్మాణం జరుగుతుందని, పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలు ప్రజలంతా ప్రజాప్రతిన స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సభకు తరలివచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకి విచ్చేయుచున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ ను విజయవంతం చేసేందుకు ఇంటికొకరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల కల అమరావతి రాజధాని అన్నారు. ప్రజల కలను ముఖ్యమంత్రిగా పనిచేసిన ఓ సైకో అడ్డుకున్నాడని ధ్వజమెత్తారు.అమరావతి రైతుల త్యాగ ఫలం ప్రజల పోరాట ఫలం అమరావతి రాజధాని మనకు దక్కిందన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్ లో ప్రధానమంత్రి మోడీ అమరావతి రాజధాని నిర్మాణం కోసం సహకారమందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి రావడం అంటే రాష్ట్ర ప్రజలకు ఒక పండగ లాంటిదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న నరేంద్ర మోడీకి స్వాగతం పలకడం ప్రజల కర్తవ్యం గా భావించి స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, తిరుమల శెట్టి శ్రీహరి,పొద వీరయ్య చౌదరి, నల్లపునేని రంగయ్య, తాటి నాగేశ్వరరావు, నాయకులు కామేపల్లి హరిబాబు, సుందర్ రావు, రజాక్, జనార్ధన్, సురేష్, సురేంద్రబాబు, సీతయ్య, తారక రామారావు, నాగేశ్వరరావు, బంగారు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ సభకు జిల్లా నుండి 150 బస్సులలో 7,500 మంది తరలివెళ్లేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు



**భీమవరం , వజ్రభారతి,ఏప్రిల్ 30, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** మే 2న ప్రధానమంత్రి పాల్గొనే అమరావతి రాజధాని పునః నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మే 2న గౌరవ ప్రధాని నరేంద్రమోదీ వస్తున్న క్రమంలో ప్రధాని సభకు వెళ్లేందు ప్రజలకు చేయాల్సిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించి రవాణా, తాగు నీరు సదుపాయం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా సభ వేదికకు చేరుకోవడం వంటి సన్నాహక ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ సభకు జిల్లా నుండి 150 బస్సులలో 7,500 మంది తరలివెళ్లేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్ళే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచినీరు, వైద్య సదుపాయము, ఆహారము అందించడంతోపాటు రాకపోకలకు ఎలాంటి సమస్య లేకుండా ఏర్పాటులు చేయాలన్నారు. సకాలంలో సభకు హాజరయ్యేలా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఉదయం అల్పాహారం, స్నాక్స్, మధ్యాహ్నం భోజనం, త్రాగునీరు ప్రతి బస్సుకు ఏర్పాటు చేయాలన్నారు. బస్సులను సిద్ధం చేయాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. ప్రతి బస్సుకు మెడికల్ సిబ్బందిని కేటాయించాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు. ప్రధాని పర్యటనకు ప్రజలను తీసుకువెళ్ళి తిరిగి తీసుకొచ్చేవరకు మానిటరింగ్ చేసుకునేలా సిబ్బందిని కేటాయించాలని డిఆర్ఓకు సూచించారు. ప్రధానమంత్రి పర్యటనలో భాగంగా జిల్లా ప్రజలను పంపేందుకు విధులను కేటాయించిన ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వరరావు, డి ఆర్ డి ఏ పిడి ఎమ్మెస్ ఎస్ వేణుగోపాల్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాను నాయక్, డ్వామా పిడి కే సిహెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎంత పట్టుకుని న్యాయం జరుగుతుందో వేచి చూడాలి

**బాపట్ల జిల్లా (వజ్ర భారతి)ఏప్రిల్ 29:** డ్వాక్రా మహిళలకు తెలియకుండా వారి పొదుపు సంఘాల ఖాతాలలో రుణాలు తీసుకున్నారనే ఆరోపణలతో బాపట్ల పట్టణంలో 24వ వార్డు ఆర్పి నీ, 33వ వార్డు ఆర్పి లను విధులనుంచి తొలగించినట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా దోచుకున్న సొమ్మును ఎలా రికవరీ చేస్తారనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికే వారిపై పట్టణ పోలీస్ స్టేషన్ లో కొందరు నష్టపోయిన డ్వాక్రా సభ్యులు ఫిర్యాదులు చేసారు. కేసు నమోదు చేసి వారి వద్ద నుండి దోచుకున్న సొమ్మును రికవరీ చేయాలని బాధితులు కోరుతున్నారు. ఫిర్యాదు చేసినప్పుడే వారిని విధులనుంచి తొలగించి రికవరీ చేసిఉంటే కొంత సొమ్ము అయిన బాధితులు నష్టపోయి ఉండేవారు కాదేమో. అయితే పోలీస్ అధికారులు ఎంతమేర బాధితులకు న్యాయం చేస్తారో వేచి చూడాలి. బ్యాంక్ సిబ్బంది నోటీసులు పంపిన వారు ఇప్పటికైనా ఎంత నష్టపోయారు తెలుసుకోవాలని కోరుతున్నారు. ఆర్పి ల మాయ మాటలకు మోసపోవద్దని పట్టణ మేధావులు పేర్కొంటున్నారు.

## చిన్నారులకు ఆహారం పంచిన జెకేఆర్ ఫౌండేషన్





నిడదవోలు, వజ్ర భారతి ప్రతినిధి, ఏప్రియల్ 29: తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు జే కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చర్చి పేట నందు పిల్లలకు ఆహారం పంచి పెట్టడం జరిగింది. జేకేఆర్ ఫౌండేషన్ ద్వారా దాతల సహకారంతో అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా మురికివాడల్లో, డంపింగ్ యార్డులో ఉన్న పిల్లలకు, వృద్ధులకు మంచి ఆరోగ్య కరమైన రుచికరమైన ఆహారం మరియు వస్త్రములు పంచి పెట్టడం జరుగుతుంది. నిరాశ్రయులై రోడ్డుమీద ఉన్న వారికి కూడా ఆహారం అందజేయడం జరుగుతుంది. అనాథ పిల్లలకు హాస్టల్ ఏర్పాటు చేసి వారికి మంచి చదువులు అందిస్తూ ఉన్నారు. చుట్టుపట్ల గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తుంటారు. ఎవరైనా పుట్టిన రోజులు, శుభకార్యములు సమయంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలనుకున్నప్పుడు వీరినీ సంప్రదించి ఆర్థికంగా సహకరిస్తూ ఉంటారు. అటువంటి వారి సహకారంతో ఇప్పటివరకు అనేకమైన స్వచంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పేద పిల్లలకు మరియు వృద్ధులకు ఆహార అందిస్తూ, ఆకలి తీరుస్తూ, పేద పిల్లలకు చదువులు అందిస్తూ సేవ మరియు అంకితభావంతో పనిచేస్తున్న జెకేఆర్ ఫౌండేషన్ వారిని ప్రజలు అభినందిస్తున్నారు. చర్చ్ పేట నందు సుమారు 50 మంది చిన్నారులకు రుచికరమైన ఆహారం పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెకెఆర్ ఫౌండేషన్ ఫౌండర్ పి. జ్యోతి, ట్రెజరరీ పి. వంశీ, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాల 194 విద్యార్థునులు ప్రాంగణ ఎంపిక




తణుకు, వజ్ర భారతి, ఏప్రిల్ 29 : యస్.కె.యస్.డి. మహిళా కళాశాల డిగ్రీ మరియు పీజీ (అటానమస్) తణుకులో " కేరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ విభాగం" వారు ప్రాంగణ ఎంపికలు కళాశాలలో నిర్వహించినారని, ఈ ప్రాంగణ ఎంపికలకు 5 కంపెనీలు (టెక్ మహీంద్ర, క్లౌడ్బాక్స్-99, సారాస్ఇన్ఫో, కార్వన్ మరియు లక్సేషేర్- హైదరాబాద్) వారు పాల్గొన్నారని, ఈ ఎంపికలలో 194 మంది విద్యార్థినులు ఎంపిక అయినారని, వీరికి వార్షికాదాయం సుమారు రూ. 2,40,000/-లు అని, ఎంపికైన వారు హైదరాబాద్ లో మే నెల నుండి విధులు నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యు. లక్ష్మీ సుందరీ బాయ్ తెలియజేసినారు.ఎంపికైన విద్యార్థినులు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ జి. హరిప్రసాద్, సభ్యులు సి. హెచ్. నాగరాజు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు అభినందనలు తెలియజేసినారు.



## శాంతియుతమైన నిరసనలు

**బాపట్ల జిల్లా (వజ్ర భారతి)ఏప్రిల్ 29:** వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ హెచ్ ఎం కింద సిహెచ్ఓ లుగా పని చేస్తున్నా గత 2 సంల నుండి జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామనీ జిల్లా నాయకులు వీర ప్రతాప్ అన్నారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం బాపట్ల జిల్లా డి ఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. 6 సంవత్సరాలు దాటిన సిహెచ్ఓ లను క్రమంబద్దికరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలనీ, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. ఆర్థికమైన, ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలన్నారు. తమ డిమాండ్ లను తీర్చే వరకు శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు త్రినయని, ఎస్ఎన్ రాజు, రాజా కృపా నిధి రత్నకుమారి, జిల్లా నలుమూలల నుండి సి హెచ్ ఓ లు పాల్గొన్నారు.

## కదలిరండి ఆదివాసి బిడ్డల్లారా ఆదివాసీ జే ఏ సీ కమిటీ



**రాజవొమ్మంగి, వజ్ర భారతి, ఏప్రిల్ 29. కేవిడి ప్రభాస్:** రాజవొమ్మంగి మండలం ముంజవరం గ్రామంలో ఆదివాసీ జేఏసీ కమిటీ రాష్ట్ర గౌర్నమెంట్ మేఘ డి.ఎస్.సి నోటిఫికేషన్ ప్రకటన చేసి 5వ. షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ నిరుద్యోగ యువతకు తీరని నష్టానికి గురైయ్యారు అని రాష్ట్ర స్థాయి ఆదివాసీ సంఘాల ఐక్యతతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో జీవో. 3 బదులు నూటికి నూరు శాతం ఆదివాసీ నిరుద్యోగ యువతతో ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు కల్పిస్తాను అని నమ్మించి మాట తప్పడంతో రాష్ట్ర ప్రభుత్వనికి ఏప్రిల్ 30 తేదిలోపు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మార్పు చేసి ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఆదివాసీ ప్రాంతంలో నూటికి నూరు శాతం ఉద్యోగాలు కల్పించాలి. అని డెడ్లయిన్ ప్రకటన చేసి ఉన్నారు. అలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంలో మార్పు లేని పక్షంలో . మే 02 న 5వ రాష్ట్ర షెడ్యూల్ ప్రాంతం అంత బంద్ చేస్తాం అని హెచ్చరించిన రాష్ట్ర ప్రభుత్వంలో మార్పు లేనందున మే 2 తేది న బంద్ జయప్రదం చేయుటకు అన్ని గ్రామాలలో ఉన్న చదువుకున్న యువత, ఆదివాసీ మేధావులు, ప్రజా సంఘాలు, రైతులు మరియు మహిళాలు ప్రజా ప్రతి నిధులు అందరు ఖచ్చితంగా పాల్గొని రాబోయే మన ఆదివాసీ యువతకు మంచి భవిష్యత్ కల్పనకు కృషి చేద్దాం అని బంద్ జరిపుటకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.వంతు బాలకృష్ణ . పేసా మండల అధ్యక్షులు. తాము సూరిబాబు. గంప నాగరాజు. ఇపూరి వెంకటరమణ.ఈక గాంధీ.బీరబోయిన రామకృష్ణ. గుమ్మడి ప్రసాద్. ఈక చిన్న నాగరాజు. కొనకం భీమరాజు.నాని. కాకర రామలక్ష్మి. లక్ష్మి. కొనకం వరలక్ష్మి. బాణం అప్పలకొండ. లోత పాపాయమ్మ. లోత చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ లో విద్యాశాఖ వేగం

**జిల్లాకు చేరిన పాఠ్యపుస్తకాలు**

**పాఠశాలలు ప్రారంభించే లోపే పాఠ్యపుస్తకాలను సిద్ధం చేస్తున్న ప్రభుత్వం**



కొత్తచెరువు,వజ్ర భారతి ఏప్రిల్ 29:- ఆంధ్రప్రదేశ్ లో విద్యాశాఖ వేగంగా దూసుకెళ్తోంది.పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే లోపే ప్రభుత్వ పాఠశాలల్లో,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించే విధంగా,రాష్ట్ర విద్యాశాఖ ప్రయత్నాలు ప్రారంభించింది. గతంలో పాఠశాలలు ప్రారంభమైన సకాలంలో పుస్తకాలు రాక, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడిన విషయాన్ని గుర్తించిన, విద్యాశాఖ ముందు జాగ్రత్తగా పాఠ్యపుస్తకాలను ముద్రించి, సంబంధిత జిల్లా కేంద్రాలకు తరలిస్తోంది.శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి మండల కేంద్రమైన కొత్తచెరువులో,ఉన్న గోడౌన్ కు పాఠ్యపుస్తకాలను మంగళవారం తీసుకువచ్చారు.జూన్ 13వ తేదీ లోపు అన్ని పాఠ్యపుస్తకాలను సంబంధిత మండల కేంద్రాలకు, చేర్చే విధంగా జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేస్తోంది. కొత్త చెరువులో ఉన్న గోడౌన్ కు ఇప్పటికే పాఠ్యపుస్తకాలను పంపించడం జరుగుతోంది.రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత,విద్యా శాఖలో పలు మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం విధతమే. విద్యా సంవత్సరం ప్రారంభంలోని పాఠ్యపుస్తకాలు అందించడమే లక్ష్యంగా,రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకొని అందుకు తగ్గట్టుగానే పుస్తకాల సరఫరా ప్రారంభించింది.

## ప్రధాని మోదీ సభకు దుగ్గిరాల మండలం నుంచి

# పెద్ద ఎత్తున తరలిరావాలి

### పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ





**తణుకు, వజ్రభారతి, ఏప్రిల్ 29 :** దుగ్గిరాల: అమరావతిలో మే 2న జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభకు దుగ్గిరాల మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం దుగ్గిరాల టీడీపీ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ కూటమి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని మోదీ కార్యక్రమం విజయవంతం చేయడంలో పార్టీశ్రేణులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. అమరావతి పునర్నిర్మాణానికి, రూ.లక్ష కోట్ల విలువ అయిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న ప్రధాని మోదీ ఏపీ అభివృద్ధిలో కీలక భూమిక పోషించనున్నారని తెలిపారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. జగన్ రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల ప్రతి పాదన కారణంగా పెట్టుబడులు గణనీయంగా పడిపోయాయని, రాష్ట్రవ్యాప్తంగా భూముల విలువ పడిపోయిందని విమర్శించారు. వైసీపీ నాయకులు అమరావతి మునిగిపోయే రాజధాని అని, అమరావతి నిర్మాణం కోసం ప్రజల నుండే వివిధ రూపాల్లో నిధులు వసూలు చేస్తారని అబద్దపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయడానికి కూటమి నాయకులు కృషి చేయాలన్నారు. దుగ్గిరాల మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు పేరుతో అసెంబ్లీలో అడ్డగోలు తీర్మానాలు చేసి, శాసనమండలిలో 3 రాజధానుల బిల్లులు పాస్ చేయలేదనే నెపంతో చైర్మన్ షరీఫ్ పై దాడి చేశారని అన్నారు. అమరావతిని పూర్తిగా చంపేయాలనే దుష్ట ఆలోచనలతో జగన్ రెడ్డి అండ్ కో రాజధాని రైతులను చిత్ర హింసలకు గురి చేశారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏపీ రాజధాని అమరావతిని కుప్పకూల్చాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, ఎంపీపీ షేక్ జబీనా, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ, మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి గణేష్, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.





## వక్ఫ్ చట్టం వల్ల ముస్లింలకు

# మేలు జరుగుతుంది





**మచిలీపట్నం, వజ్ర భారతి, ఏప్రిల్ 29:** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో, రాష్ట్ర బిజెపి పార్టీ సూచనల మేరకు జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు ఆధ్వర్యంలో, బిజెపి నాయకులు జిల్లా కన్వీనర్ "పోతిరెడ్డి కృష్ణకాంత్" నిర్వహణలో, జాతీయ పార్టీ మరియు రాష్ట్ర పార్టీ సూచన మేరకు మంగళవారం వేమూరి వెంకటసుబ్బయ్య కళ్యాణ మండపం, మచిలీపట్నం నందు జరిగిన వక్ఫ్ బోర్డ్ చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవి కిరణ్, మైనార్టీ మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సయ్యద్ బాషా, %ణతీ%. ముళ్ళపూడి రేణుక, బిజెపి నాయకులు జిల్లా కన్వీనర్ పోతిరెడ్డి కృష్ణకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కన్వీనర్ శేషు కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు మైనారిటీ మోర్చా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ మాట్లాడుతూఈ కొత్త వక్ఫ్ చట్టం వల్ల ముస్లిం సోదరులు అణగారిన వర్గాల్లో ఎలా ఉపయోగపడుతుందో ముస్లిం మహిళలకు ఇందులో ప్రాతినిధ్యం ఇస్తూ గవర్నమెంట్ తీసుకుని నిర్ణయం పార్లమెంట్లో బిల్ రూపంలో వచ్చి ఎంతోమంది ముస్లిం సోదర సోదరీమణులకు ఒక వరంగా మారిందని" తెలియజేశారు, అనంతరం సయ్యద్ బాషా మాట్లాడుతూ "అసలు బిజెపి అంటే హిందూ మతతత్వ పార్టీ అని ఒక అపోహ ఉంది బిజెపిలోని మైనారిటీ మోర్చాకి జనరల్ సెక్రటరీగా పని చేస్తూ ఎంతో మంది మన్ననలను పొందిన ఆయన బిజెపి ఒక గొప్ప పార్టీ అని అలానే మన ప్రభుత్వం తెచ్చిన ఈ యొక్క వర్ఫ్బ సవరణ చట్టం తన తోటి ముస్లిం సోదర సోదరీమణులకు ఎంత ఉపయోగపడుతుందో తెలియజేశారు" అనంతరం ముఖ్య అతిథి ముళ్లపూడి రేణుక మాట్లాడుతూ ఒక గొప్పదనం మధ్యస్థాయి మరియు దిగువ మధ్యతరగతి వర్గాల్లో బీద ముస్లిం మహిళలకు ఎలా ఉపయోగపడుతుందో తెలియజేశారు, ముఖ్యంగా ముస్లిం మహిళలకు ఈ కొత్త చట్టంలో వచ్చిన ప్రాధాన్యతను కొనియాడారు.

## రూడకోటలో ఘనంగా గంగమ్మ తల్లి ఉత్సవాలు

### అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్న భక్తులు



**పెదబయలు, వజ్రభారతి, ఏప్రిల్ 29:** అల్లూరి జిల్లా పెదబయలు మండలం రూడకోట గ్రామంలో మూడేళ్లకొకసారి జరిగే గంగమ్మ తల్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. రూడకోట గ్రామంలో మూడు సంవత్సరాలకు ఒకసారి గంగమ్మ తల్లి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ ఉత్సవాల్లో భాగంగా వారం రోజుల క్రితం ఊరి పొలిమేర నుండి గంగమ్మ తల్లిని పూజారి ఇంటి వద్దకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి, బుడియా వేషధారణతో గంగమ్మ తల్లి ఉత్సవాలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఉత్సవాలు రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మొదటి రోజు రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి,మరుసటి రోజు ఉదయం నుండి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక పూజలలో పంచాయతీలోని 14 గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు బుడియా వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. ఈ ఉత్సవాలను స్థానిక సర్పంచ్ సురేష్ కుమార్, 14 గ్రామ ప్రజలు, ఉద్యోగుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు లకే చంద్రబాబు, సొలగం బాలరాజు, కిముడు సన్యాసిరావు, మఠం లక్ష్మణ్ పడాల్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తెలిపారు.

## గ్రేవ్,పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి





- **గస్తీలలో తనిఖీలు పెంచి నిఘా పటిష్టం చేయాలి**
- **సాక్ష్య యాప్ పై అవగాహన కల్పించాలి**
- **సోషల్ మీడియాపై గట్టి నిఘా ఉంచాలి**
- **శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న**

**పుట్టపర్తి,వజ్ర భారతి ఏప్రిల్ 29:-** జిల్లాలో గ్రేవ్,పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు,ప్రాపర్టీ కేసులలో రికవరీ పర్సంటేజీలు బాగా పెంచి ,బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.ఈ సంధర్బంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని, జిల్లాలోని డిఎస్పీలు,సిఐలు,ఎస్ఐలతో ఎస్పీ సీసీటీఎన్ఎస్ ద్వారా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని సబ్ డివిజన్లు, పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలు,గ్రేవ్ నాన్ గ్రేవ్ ఎస్సీ,ఎస్టీ,ఫోక్సో , పొలిటికల్ కేసులపై ఆరా తీశారు.నేర నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలన్నారు.డ్రంకెన్ డ్రైవింగ్ వలన రోడ్డు ప్రమాదాలను తీవ్రంగా పరిగణిస్తామని,ప్రతిరోజు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు.సోషల్ మీడియా పై గట్టి నిఘా ఉంచాలన్నారు.సిసిటిఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు కేసులు అప్డేట్ చేయాలన్నారు.ఈ సాక్ష్య యాప్ పై శిక్షణ ఇప్పించి అవగాహన కల్పించాలన్నారు.మాదక ద్రవ్యాల దుష్ఫలితాలపై ప్రజలకు తెలియజేయాలన్నారు.అనంతరం వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన 44 మంది పోలీసు అధికారులు,పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలను ఎస్పీ అందజేశారు.ఈ నేర సమీక్షా సమావేశంలో డీఎస్పీ లు విజయకుమార్,శివన్నారాయణస్వామి,నరసింగప్ప,హేమంత్ కుమార్,ఎస్బిసిఐబాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్ కుమార్, సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో 23 మందికి గాయాలు



పెదబయలు, వజ్రభారతి, ఏప్రిల్ 29: తేనెటీగల దాడితో 23 మంది గిరిజనులకు గాయాలైన ఘటన అల్లూరి జిల్లా పెదబయలు మండలం జిరుగులపుట్టు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రూడకోటలో గ్రామంలో మూడేళ్లకు ఒకసారి జరిగే గంగమ్మ తల్లి ఉత్సవాల నేపథ్యంలో గంగమ్మ తల్లికి జిరుగులపుట్టు గ్రామస్తులు మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ సమీపంలో ఉన్న గ్రామ దేవత రచ్చబండ వద్ద గ్రామస్తులంతకుడి వంటలు చేసుకొని గ్రామస్తులంతా భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. అయితే మంగళవారం గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి గ్రామస్తులంతా వంటలు చేసే క్రమంలో ఒక్కసారిగా గ్రామస్తులపై తేనెటీగల దాడి చేశాయి. దీంతో జిరుగులపుట్టు, సరియాపల్లి గ్రామస్తులు 23 మందికి తీవ్ర గాయాలు కాగా హుటా హుటిన రూడకోట పీహెచ్సీకి తరలించగా వైద్య అధికారులు కిషోర్, సత్యరావు లు వైద్య సేవలు అందించారు. ఈ విషయమై రూడకోట పీహెచ్సీ వైద్యాధికారి కిషోర్ కు వివరణ కోరగా జిరుగులపుట్టు, సరియపల్లి గ్రామస్తులు 23 మందికి తేనెటీగలు దాడి చేశాయని, వారందరిని వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం 23 మంది ఆరోగ్యం కూడా బాగానే ఉందని ఆయన తెలిపారు.




## సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం

**కల్లూరు లో జరిగిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

సత్తుపల్లి (కల్లూరు) ఏప్రిల్ 29 (వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి) భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ది.29-04-25(మంగళవారం)-రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.కల్లూరు మేజర్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో భూభారతిపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మట్టా రాగమయి ముఖ్య అతిధి గా హాజరయ్యారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు,పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు.జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు,రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు.గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు ,భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ,కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చంద్రరావు,కల్లూరు మండల అధికారులు రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులు,కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు,గ్రామ నాయుకులు, కార్యకర్తలు,రైతులు, రెవున్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా ఉచిత మజ్జిగ పంపిణీ..




కూకట్పల్లి వజ్రభారతి దినపత్రిక ప్రతినిధి (వీర శేఖర్ రెడ్డి) ఏప్రిల్ 29: దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా, కె.పి.హెచ్.బి లోని భాగ్యనగర్ కాలనీలో రాహుల్ దాసరి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోల్డ్ మాన్‌గా కొండా విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ మాట్లాడుతూ, వేసవి తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా మజ్జిగ పంపిణీ చేయడం అనేది అభినందనీయమని, రాహుల్ దాసరి టీంకు తెలిపారు. మరెన్నో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని వారిని ప్రోత్సహించారు. ఈ వేసవి కాలం మొత్తం పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాసాగర్, శ్రీనివాస్ యాదవ్, హరికుమార్, హరికృష్ణ, సతీష్ నాయుడు, బుల్లెట్ రవి, రవీందర్, రాకేష్, అర్జున్ తదితరులు



తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జస్టిస్ షమీమ్ అక్తర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

**(వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి హైదరాబాద్)**

# పోలవరం ఎడమ కాలవ పనులు త్వరగా చేయాలి..

**2025 జూన్ కి హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ**

**2026 జూన్ కి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు లక్ష్యంను చేరుకోవాలి.**


**ఇరిగేషన్ ఉన్నతాధికారులతో మంత్రి నిమ్మల సమీక్ష.**

అమరావతి (సచివాలయం) ఏప్రిల్ 29 (వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి) 2025 జూన్ కి హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేయడంతో పాటు, 2026 జూన్ కి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా, చంద్రబాబు లక్ష్యంను మనం అందుకోవాలి అని అన్నారు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. మంగళవారం అమరావతి సచివాలయంలో పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులపై ఆయా ప్రాజెక్టుల సిఈలు, ఎస్ఈలు, ఈఈలు మరియు ఎజెన్సీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారాయన. ఈ సమీక్షలో మంత్రితో పాటు ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.ఇటీవలే హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులను ప్రత్యక్షంగా పరిశీలించనప్పుడు పనులు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జరుగడంలేదని అన్నారు. సీజన్ మొదలయ్యే నాటికి హంద్రీనీవా ప్రధాన కాలువ మొదటి దశ పనులు పూర్తవ్వాలని అధికారులు, ఏజెన్సీలకు దిశా నిర్దేశం చేశారు. త్వరలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి, పనులపై సమీక్ష చేస్తారని అందుకు తగ్గట్టుగా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

**పోలవరం ఏడవకాలవ పనులు త్వరగా చేయాలి..**

పోలవరం ఎడమ కాలువ పనులైతే నత్తనడకన సాగుతున్నాయని, అనుకున్న సమయానికి పనులు పూర్తిచేసేలా, మెషినరీ, డంపర్లు, ఎక్సకవేటర్లు, బ్యాచింగ్ ప్లాంట్లు, రోలర్లు ఏర్పాటు చేసుకోవాలని ఏజెన్సీలను ఆదేశించారు. ఇచ్చిన గడువు లోగా పనులు పూర్తికాకపోతే ఏజెన్సీలు, సంబందిత అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పోలవరం ప్రాజెక్టును మే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు, ప్యానల్ ఆఫ్ ఎక్స్పర్ట్స్ కమిటీ సందర్శించనుందని, ఈలోగా ఈసిఆర్ఎఫ్ డ్యాంకు సంబంధించిన డిజైన్స్ తీసుకోవాలని పోలవరం సీఈకు సూచించారు మంత్రి నిమ్మల. ముందుగా గ్యాప్-1 లో ఈసిఆర్ఎఫ్ ధ్యాం నిర్మాణ పనులు పూర్తిచేసేలా డిజైన్స్ తీసుకోవాలని, వెంటనే గ్యాప్-2 పనులు కూడా మొదలుపెట్టేలా నిపుణుల కమిటీ నుండి అనుమతులు పొందాలని సూచించారు. ప్రస్తుతం గ్యాప్2లో ధయాఫ్రంవాల్ నిర్మాణ పనులు చురుకుగానే జరుగుతున్నాయని, ఇప్పటికి రెండు కట్టర్లు, రెండు గ్రాబర్ల సాయంతో 217 మీటర్లు నిర్మాణం పూర్తైందని, మే మొదటి వారంలో మూడో కట్టర్ తో పనులు మొదలుపెడతామని ప్రాజెక్టు అధికారులు మంత్రి కి తెలిపారు. అదేవిధంగా వర్షాకాలం మొదలయ్యే లోపు ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం పనులను మే చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులకు, ఏజెన్సీ ప్రతినిధులుకు సూచించారు.





**ఇంక వెలిగొండ ప్రాజెక్ట్ లో టన్నెల్-2 లో**

బెంచింగ్, లైనింగ్ పనులు ఏప్రియల్ నెలలో నిర్దేశించిన లక్ష్యానికి చేరుకోకపోవడం పై అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్, లైనింగ్, రిటైనింగ్ వాల్ కు వెను వెంటనే 10 రోజులలో టెండర్లు పిలిచి, పనులను ఏజెన్సీలు వెంటనే మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వచ్చే సమీక్ష నాటికి ఆయా ప్రాజెక్టుల పనుల్లో పురోగతి కనిపించాలని అధికారులను ఆదేశించారు.

## సారూ.. మా వాడకు రోడ్డేయండి.. ప్లీజ్

**అధికారులకు గోడు వెళ్ళబోసుకున్న కాలనీ వాసులు**

**అధికారులు స్పందిస్తారా...? స్పందించరా..?**

లక్షెట్టిపేట. వజ్ర భారతి, ప్రతినిధి, ఏప్రిల్ 29: మా వాడకు రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని ఏడో వార్డు మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని ఏడో వార్డులోని ఎయిర్టెల్ టవర్ ఏరియా కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలం రాకముందే డ్రైనేజీ నిర్మించాలని, వర్షాకాలంలో డ్రైనేజీ లేకపోవడం వల్ల మురుగు నీరు రోడ్డు పైకి వచ్చి దోమలకు ఆవాసంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చినుకులు పడితేనే రొడ్డంతా చిత్తడిగా మారి రాకపోకలకు ఇబ్బంది తలెత్తు తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు తమ సమస్య పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా మూడు కరెంటు పోల్స్ వేసి కరెంటు సక్రమంగా వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు విన్నవించారు. అధికారులు మాత్రం స్పందిస్తారా..? స్పందించరా..? అనేది వేచి చూడాల్సిందే..




వినతిపత్రం ఇచ్చిన వారిలో బత్తుల వెంకటేష్, అల్లంపల్లి రమేష్, గుండ ప్రవీణ్, చెల్ల శ్రీనివాస్,బియ్యల శంకరయ్య, తోట లక్ష్మణ్, ఆకేష్,కొడిమ్యాల వెంకటేష్, వసంత్, తదితరులు ఉన్నారు.

## మేడ్చల్ ప్రజావాణిలో 68 ఫిర్యాదులు నమోదు

కుత్బుల్లాపూర్ వజ్ర భారతి దినపత్రిక, ప్రతినిధి :-ఆకుల కరుణ ఏప్రిల్ 29. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సజీవంగా సాగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి రెవెన్యూ అధికారి హరిప్రియ ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 68 ఫిర్యాదులు అందాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఫిర్యాదుదారులు తమ జీవనోపాధికి సంబంధించిన సమస్యలు, భూ సమస్యలు, పింఛన్, రేషన్ కార్డు సమస్యలు, హౌసింగ్, అభివృద్ధి కార్యక్రమాలపై అసంతృప్తి వంటి అంశాలను అధికారులు ముందు ఉంచారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన హరిప్రియ, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.సమావేశానికి హాజరైన అన్ని శాఖల జిల్లా అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు.



దరఖాస్తులపై వేగంగా విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్వో హరిప్రియ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె హామీ ఇచ్చారు. ఫిర్యాదుల పరిష్కారం ప్రక్రియను నిష్పాక్షికంగా చేపట్టి, పౌరుల నమ్మకాన్ని నిలబెట్టాలని అధికారులకు సూచించారు.పౌరుల న్యాయహక్కులను పరిరక్షించే దిశగా ప్రజావాణి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని హరిప్రియ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించేందుకు అందమైన వేదికగా ప్రజావాణి ఉపయోగపడుతోందని ఆమె పేర్కొన్నారు.



## గ్రామదేవతల ఆరాధన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :వజ్ర భారతి, ఏప్రిల్ 29:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో తెలగ రామవరం గ్రామపంచాయతీ హరిజనవాడలో నూతనంగా కొలువైన ముత్యాలమ్మ తల్లిని, బొడ్రాయి లను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంత శుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామ దేవతలను ఆరాధించడం మన తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు ఇక్కడి ప్రజలకు ఎల్లకాలం ఉండాలన్నారు. ప్రతి ఏడాది ముత్యాలమ్మ తల్లి పండుగ నిర్వహిస్తూ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాగా సీతారాములును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,ఓబీసీ నాయకులు బొబ్బాల.వెంకట్ యాదవ్, ఉమ్మడి కారుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యాసరపు నరసింహరావు, మాలోత్ బలరాం, మార్ల.శ్రీనివాస్,ఏనుగుల. వెంగలరావు,బండ.వెంకటేశ్వర్లు, కంకిపాటి.సతీష్, బొల్లం.రమేష్, విందారరావు వెంకటేశ్వర్లు, పోతురాజు.వెంకన్న, కండె.రాములు, సోషల్ మీడియా సాయిచంద్, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ చైర్మన్‌గా నియమితులైన జస్టిస్ శివ శంకర్ రావు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.

**(వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి హైదరాబాద్)**

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిన్నారం మండల స్థాయి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు

### జిన్నారం మండల రైతు వేదిక కు పెద్ద సంఖ్యలో హాజరై అవగాహన పొంది కార్యక్రం విజయవంతం చేయాలి: వద్దే కృష్ణ

### మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిన్నారం మండలం



సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల రైతులకు జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వద్దే కృష్ణ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తేదీ 30/04/2025 బుధవారం రోజున ఉదయం 10:30 గంటలకు జిన్నారం రైతు వేదిక లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ,ఆర్డీవో జిన్నారం తహసిల్దార్ బిక్షపతి, ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ప్రభుత్వ అధికారులు హాజరవుతున్నారు కావున జిన్నారం మండలంలోని గల అన్ని గ్రామాల రైతులు ప్రజలు భూభారతి అవగాహన సదస్సులో పాల్గొనవలసిందిగా కోరుతున్నాం అన్నారు.

## కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడులను ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన తెలియజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: వజ్ర భారతి, ఏప్రిల్ 29:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బూర్గంపాడు రైతు వేదిక నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీతో నిరసన తెలియజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బూర్గంపాడు మండల కేంద్రంలో జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు పాయం వెంకటేశ్వర్లు క్షతగాత్రులందరికీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ దారుణ దాడికి పాల్పడిన నేరస్తులకు శిక్షలు కల్పించేందుకు సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచాలని సూచించారు. పార్టీల నాయకులు కార్యకర్తలు కలసి కొవ్వొత్తు లతో నిరసన తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు, ముస్లిం సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

## విషాదం నింపిన ఫొటోషూట్

కుతుబుల్లాపూర్ వజ్రభారతి దినపత్రిక,ప్రతినిధి : ఆకుల కరుణ ఏప్రిల్ 29: కుతుబుల్లాపూర్ జవహర్ నగర్ లోని క్వారీ ప్రాంతంలో ఒక విషాదం చోటు చేసుకుంది. 17 ఏళ్ల తరుణ్, అతని ఆరుగురు స్నేహితులతో కలిసి ఫొటోషూట్ కోసం ఆ ప్రాంతానికి వెళ్లి, రీల్స్ వీడియో షూట్ చేస్తూ క్వారీ లోపల పడిపోయాడు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తరుణ్ ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడని తెలిసింది. ఫొటోషూట్ చేయడానికి ఎంచుకున్న ప్రాంతంలో లోతును అంచనా వేయకుండా ఇంత పెద్ద ప్రమాదం జరిగింది. ఈత రాక, క్వారీ లోకి జారి పడిన తరుణ్ మృతి చెందాడు. జవహర్ నగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం కోసం తరలించారు.



# 72వ మిస్ వరల్డ్ అందాల పోటీకి ఏర్పాట్లపై సమీక్ష

### కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి సీఎం



హైదరాబాద్ ఏప్రిల్ 29 (వజ్ర భారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి) మిస్ వరల్డ్ అందాల పోటీ 2025 పోటీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే నెల 10 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 ఏర్పాట్లపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో 72 వ మిస్ వరల్డ్ నిర్వహణకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను సమావేశంలో అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు. కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసే అతిథుల కోసం ఎయిర్‌పోర్టు, వారు బస చేసే హొటళ్ళు, కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి పోలీసు అధికారులను ఆదేశించారు. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు అతిథుల ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమాలకు సంబంధించి విభాగాల వారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని, మిస్ వరల్డ్-2025 ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, పూర్తి చేయాల్సిన పనులు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## పిల్లల విద్యలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన బోయినా నర్సయ్య ఉపాధ్యాయుడుకి పిల్లర్ ఆఫ్ ది నేషన్ 2025 అవార్డు దక్కింది.

కుత్బుల్లాపూర్ వజ్రభారతి దినపత్రిక, ప్రతినిధి :ఆకుల కరుణ ఏప్రిల్ 29: గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్ విద్యానగర్, కాజీపేటలో హిందీ టీచర్‌గా పనిచేస్తున్న బోయినా నర్సయ్య తన కృషితో విద్యారంగంలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చారు. ఆయన తన విద్యా విధానం, విద్యార్థుల పట్ల చూపిన ప్రేమ, బాధ్యత, మరియు శ్రమతో సమాజంలో గొప్ప గుర్తింపును పొందారు. నర్సయ్య విద్యార్థుల మనసులను అర్థం చేసుకుని, వారికి సరైన మార్గదర్శనం ఇవ్వడంలో ప్రత్యేకత చూపారు. ఆయన పాఠశాలలో విద్యార్థులు కేవలం పాఠాలు నేర్చుకోవడం మాత్రమే కాకుండా, జీవిత విలువలను, సామాజిక బాధ్యతలను కూడా గ్రహించగలిగారు. నర్సయ్య తరగతుల్లో అందించే ప్రతి పాఠం, ఒక కొత్త ఆలోచనా ధోరణిని ప్రేరేపిస్తుంది, ప్రతి విద్యార్థి తన శక్తులను గుర్తించి వాటిని సమాజంకు ఉపయోగపడేలా మార్చగలడు. నర్సయ్య విద్యారంగంలో చేసిన ప్రత్యేక కృషిని మరింత విలువైనదిగా చేస్తుంది. ఆయన తరగతిలో మానసిక వికాసం, భావోద్వేగ ప్రగతి, మరియు వ్యక్తిత్వ పెంపకంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి విద్యార్థికి ఒక వ్యక్తిగా ఎదుగుతూ, సృజనాత్మకంగా ఆలోచించేందుకు ఆయన ప్రేరణ ఇచ్చారు. ఈ క్రమంలో “పిల్లర్ ఆఫ్ ది నేషన్ అవార్డు-2025” అందుకోవడం, ఆయనకు ప్రాముఖ్యాన్ని పెంచే పెద్ద గౌరవంగా నిలిచింది. ఈ అవార్డు ఆయన అప్రతిహత కృషిని, విద్యారంగంలో చేసిన విశేష సేవలను గుర్తించేలా ఉండింది. నర్సయ్య విద్యారంగంలో చేసిన ఈ కృషి, పిల్లల భవిష్యత్తు రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తోంది. ఆయన చూపిన విధానం, ప్రతీ విద్యార్థి జీవితంలో మార్పు తీసుకువచ్చేందుకు దోహదపడుతుంది. అందరూ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ మార్గాన్ని అనుసరించి, సమాజంలో విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలి. ఈ పురస్కారం, నర్సయ్య గారికి చేసిన సేవలకు ఒక గొప్ప గుర్తింపు. ఆయన స్థానం, విద్యారంగంలో మార్పు తీసుకువచ్చేందుకు, మరింత ప్రేరణను అందించేందుకు దోహదపడుతుంది.




# పీఏ పల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కాలి సీటు దర్శనం

### తహశీల్దార్ ఆర్.ఐ. లేక రైతులకు తప్పని తిప్పలు

### జిల్లా కలెక్టర్ స్పందించి పలు చర్యలు తీసుకోవాలని కోరిన వివిధ గ్రామాల ప్రజలు

**నల్గొండ జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నల్గొండ జిల్లా పీ.ఏ ప.ల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ లేక రెండు రోజుల నుండి రైతులకు. తప్పని తిప్పలు భూముల సమస్యల పైన సర్టిఫికెట్లు కోసం రెండు రోజుల పాటు రైతులు వివిధ గ్రామాల ప్రజలు ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. తేదీ 28,04,2025 సోమవారం రోజు మండల రెవెన్యూ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ తాసిల్దార్ ఇద్దరు కూడా అందుబాటులో లేక ఈరోజు 29 మంగళవారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ వచ్చినట్టు వచ్చి ఆకస్మాత్తుగా దర్శనమిచ్చి ఎల్లిపోయాడని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల విషయమై రైతులను వజ్రభారతి దినపత్రిక ప్రతినిధి సమస్య అడిగి తెలుసుకోగా రైతులు వారి ఆవేదనను వెల్లడించడంతో, వివరణ కోసం తహసీల్దార్ ను వజ్ర భారతి న్యూస్ రిపోర్టర్ చరవాణిలో వివరణ కోరగా తెలుసుకోవడం కోసం ఎలాంటి వివరణ ఇవ్వలేదు . రైతులు ప్రజలు భద్రభారతి దినపత్రిక ద్వారా జిల్లా ఉన్నతాధికారులకు తమ గోడును వెళ్ళవేస్తూ తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు. ఒకరు ఉంటే ఒకరు ఉండక మా సమస్యలు పరిష్కారం గాక మేము నాలుగైదు కిలోమీటర్ల దూరం కెళ్ళి వచ్చి పది గంటల నుండి నాలుగు గంటల వరకు ఎదురు చూడాల్సి వస్తుంది ఇప్పటికైనా తహసిల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ అందుబాటులో ఉండి మా సమస్యల పరిష్కార దిశగా ఉంటే ప్రభుత్వాలపైన పాలకుల పైన నమ్మకం ఉండి రైతులకు సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారికి న్యాయం చేయాలని పెట్టిన జిల్లా కలెక్టర్గా స్పందించి పలు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కార్యాలయంలో విధి నిర్వహణలో గయాజరైతున వ్యక్తులను గుర్తించి తగు చర్య తీసుకుని వివిధ గ్రామాల ప్రజలకు వారి అవసర నిమిత్తం రెవెన్యూపరమైనటువంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నామన్నారు.







# పద్యకవి వెంకటే్ కు పద్యపఠన పురస్కారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వజ్ర భారతి ఏప్రిల్ 29: నిర్మల్ కు చెందిన ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత డా బి. వెంకట్ “పద్యపఠన పురస్కారం” అందుకున్నారు. హైదరాబాదు రవీంద్రభారతి సమావేశ మందిరములో మహతీ సాహితీ కవిసంగమం ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి కవి సమ్మేళనములో కవి సంగమం అధ్యక్షులు అడిగొప్పుల సదయ్య, సినీ గేయ రచయిత సాధనాల వేంకట స్వామినాయుడు, ఆర్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ,భవాని సాహిత్య వేదిక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్, ప్రముఖ కవి కొలుకలూరి ఇనాక్ చేతులమీదుగా డా బి. వెంకట్ పద్యపఠన పురస్కారమును స్వీకరించారు ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ ప్రముఖకవులు రచించిన వివిధ పుస్తకాల ఆవిష్కరణ సభలో ఆయన పాల్గొన్నారు. సంధానకర్త గీతాశైలజ,శతకకవులు-డా బల్లూరి ఉమాదేవి, పి వి వి యన్ రాజకుమారి, డా చీదెళ్ళ సీతాలక్ష్మి, పరిమి వెంకట సత్యమూర్తి లు వెంకట్ ను అభినందించారు. 100 మంది కవితాగానం చేయగా నిర్మల్ నుండి వెంకట్ పాల్గొన్నారు. పద్యవైభవముపై పద్యాలను ఆయన అక్కడి సభలో వినిపించారు.



## 4,500 కోట్ల పెండింగ్ బకాయిలను వెంటనే మంజూరు చేయాలి

**ఆర్డీఓ ఆఫీస్ ముట్టడి వినతి పత్రం అందజేయుట**

**సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్**



నల్గొండ జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రిల్ 29 జిల్లా బ్యూరో బి.వి లక్ష్మి: దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు , రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి, ధర్నా చేసి లిరమణ రెడ్డి ఆర్ డి ఓ దేవరకొండా కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినప్పటికీ పేద విద్యార్థుల యొక్క స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ మీద ఎటువంటి శ్రద్ధ లేకుండా నిర్వీర్యం చేసే దిశలో ఉన్నారు స్కాలర్షిప్ లు నాలుగు సంవత్సరాల నుండి ఇవ్వకుండా పోతే బీ సి, ఎస్ సి, ఎస్ టి , మైనారిటీ, విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఏమి కావాలి అని ప్రశ్నించారు. ప్రభుత్వం కలగజేసుకొని విద్యార్థులకు స్కాలర్షిప్లు వెంటనే అందివ్వాలని లేనియెడల పెద్ద ఎత్తున బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికారంలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజా సంక్షేమం దృష్ట ఆలోచన చేసి ప్రజలకు న్యాయం చేయాలని ఇబ్బందులకు గురి చేయకూడదని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ వస్కుల సుధాకర్, ఎంఆర్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ సహదేవు డు. వరికుప్పల శ్రీను ఆర్మీ, తూటుపల్లి శ్రీను పున్న వెంకటేశ్వర్లు నేత, కానుగుల మోహన్, గోవిందు , రెడ్డి కోటేశ్వర్లు, మాకం చంద్రమౌళి, గూడూరి లక్ష్మణ్ , వద్యా గోపి నాయక్ ,రవి నాయక్ , రామావత్ మోతిలాల్, ప్రైవేట్ కాలేజ్ యజమాన్యాలు ఆంజనేయులు, వెంకటయ్య , కస్నా నాయక్ , గణేష్ , సైదిరెడ్డి , అన్ని ప్రజా సంఘాల నాయకులు,కుల సంఘ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఉషా పోటీలకు ఎంపికైన ముద్దం శ్రేయన్ కార్తికేయ




నిర్మల్ జిల్లా ప్రతినిధి వజ్ర భారతి ఏప్రిల్ 29: సిరిసిల్ల జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఉష పోటీలు ఈనెల 26 నుండి 28 వరకు జరిగాయి. ఇందులో నిర్మల్ జిల్లా నుండి 28 కేజీల విభాగంలో ముధోల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన ముద్దం శ్రేయన్ కార్తికేయ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం పొంది, మే 26 నుండి 31 వరకు తమిళనాడులో జరిగే జాతీయస్థాయి ఉష పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవడం ఆనందంగా ఉందని శ్రేయన్ కార్తికేయ తెలిపారు.

## దోమల నివారణ మందు పిచికారి

**రాజవొమ్మంగి, వజ్ర భారతి, ఏప్రిల్ 29. కేవిడి ప్రభాస్:** సోమవారం బోనంగి పాలెం, మంగళవారం గడు ఒకుర్తి.. దోమల నివారణ మందు ఏ.సీ.యం 5 శాతం పిచికారి పూర్తి అయినది,బుధ వారం చీడిపాలెం..గ్రామంలో జరుగుతుంది అని, ఇళ్ళ వద్ద ఉండి, ఇంటి లోపల బయట సామానులు సర్దు కొని దోమల నివారణ మందు పిచికారి సిబ్బందికి సహకారం అందించి , దోమలు, దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా, డెంగీ, పైలరియా, మెదడు వాపువ్యాధులు అరికట్టాలని కోరారు.



# మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

### మెదక్ జిల్లా కేంద్రంలోని హెచ్ కన్వెన్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

### మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





మెదక్ జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్: మెదక్ జిల్లాలో ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిలుగా మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావు,మెదక్ ఎమ్మేల్ మైనంపల్లి రోహిత్ రావు,రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మాజీ జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఊట్లా వరప్రసాద్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి గార్లు హాజరైనారు.ఈ సందర్భంగా పార్టీ అధినేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విస్తృత భావజాలం ఉన్న పార్టీ అని.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుందని.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత నిర్మాణ పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రభుత్వ అభివృద్ధి పనులను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పలువురి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ.. పార్టీ కోసం పని చేసిన వారికే అన్ని రకాల పదవులను ఇవ్వనున్నట్లుగా పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీనే నమ్ముకుని పని చేయడం వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బ్లాక్, మండల,గ్రామ కమిటీలను ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. జిల్లాలో 493 గ్రామాలు, 21 మండలాలు, 2 అసెంబ్లీని యోజకవర్గాల్లో 4 బ్లాక్ లు ఉన్నాయి. వీటన్నింటికి కొత్త అధ్యక్షులను ఎన్నుకుంటారు. ఆ తర్వాత మే 3 నుంచి 19 వరకు అసెంబ్లీ, బ్లాక్ లెవల్, 13 నుంచి 20 వరకు మండల స్థాయి మీటింగ్ లు జరుగుతాయి. మండల పార్టీ అధ్యక్ష పదవికి ఐదుగురి పేర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ముగ్గురి పేర్లతో టీపీసీసీకి ప్రపోజల్ పంపుతారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 18 నెలలోనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు విదేశాల నుంచి లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు తెచ్చారన్నారు. ఈ దేశంలోనే మొదటి సారిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని వివరించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి రామచందర్, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, సుప్రభాత రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు భవాని, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, .ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొనారు.

## మత ఘర్షణలు వద్దు హిందూ ముస్లిం ఐకమత్యం తో కలిసిమెలిసి ఉండాలి

**సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితో పంకజ్**



సంగారెడ్డి జిల్లా వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్: జిన్నారం మండల కేంద్రంలో హిందువులకు ముస్లింలకు మధ్య జరిగిన ఘర్షణ వివాదా కేసు ను తొలగించండి. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావులకు మెమోరండం సమర్పించిన జిన్నారం గ్రామ నాయకులు సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఆదేశాల మేరకు జిన్నారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శాంతియుత సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు, పటాన్చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నయుముద్దీన్, జిన్నారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగలక్ష్మి కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితో పంకజ్, సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిన్నారం గ్రామంలో జరిగిన సంఘటన పట్ల శాంతిని నెలకొల్పడం కోసం హిందూ ముస్లిం కుల పెద్దలను వివిధ పార్టీల రాజకీయ నాయకులను యువజన నాయకులను ఆహ్వానించి ఇటీవల జరిగిన వివాదాన్ని రూపుమాపి మతసామరస్యాన్ని వ్యక్తుల మధ్య ఐక్యమత్యాన్ని పెంపొందించి అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉండడం కోసం ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా సయోధ్యతో కలిసిమెలిసి ఉండాలని తెలియజేయడం జరిగింది. అనంతరం జిన్నారం గ్రామానికి చెందిన వివిధ రాజకీయాల పార్టీ నాయకులు యువజన నాయకులు జిల్లా ఎస్పీ జిల్లా అడిషనల్ ఎస్పీ ని కలిసి మెమొరం సమర్పిస్తూ జిన్నారం గ్రామానికి చెందిన పలువురు అరెస్టు అయిన వారిపై నుండి కేసులు ఎత్తివేయాలని కొత్తగా వేరే వాళ్లపైన ఎలాంటి కేసులు నమోదు చేయవద్దని వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంగారెడ్డి జిల్లా జిల్లా వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం తాజా మాజీ ఉపసర్పంచ్ గుట్టమీద శ్రీనివాస్ రెడ్డి, బండి శ్రీకాంత్ గౌడ్, పుట్టి భాస్కర్, పూడూరి సుధాకర్, గోపగాని శ్రీనివాస్, ఏ.రాఘవేందర్ రెడ్డి, జిన్నారం రాము, నల్తూర్ తాజా మాజీ సర్పంచ్, జిల్లా యువజన సంఘాల ఉపాధ్యక్షులు ఆది రామకృష్ణ, జిన్నారం తాజా మాజీ వార్డ్ మెంబర్ ఏర్పుల లింగం, బ్రహ్మేంద్ర గౌడ్, ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు గ్రామ పెద్దలు ఇందు ముస్లిం మతాల సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## విశాకా ఇండస్ట్రీస్ ఆటమ్ సోలార్ రూఫ్ , ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు, ఆటమ్ ఈ-బైక్ ప్రారంభం

**కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ**

**ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి**




తెలంగాణ రాష్ట్ర వజ్రభారతి న్యూస్ ఏప్రిల్ 29 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్: పునరుత్పాదక ఇంధన రంగాన్ని పురోగమింపజేసే దిశగా, రాహుల్ గాంధీ నేడు రాయ్బరేలీలో విశాకా ఇండస్ట్రీస్ రూపొందించిన ఆటమ్ సోలార్ రూఫ్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం భారతదేశంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్నిగ్రీన్ మోబిలిటీ పరిష్కారాలను వేగవంతం చేసే దిశగా ఒక కీలక ముందడుగు. ఈ ప్రారంభ వేడుకలో, ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు ఆటమ్ ఈ-బైక్లను కూడా ప్రారంభించారు. ఈ ఆవిష్కారాలు విశాకా ఇండస్ట్రీస్ యొక్క పర్యావరణ అనుకూలమైన, ఆవిష్కరణాత్మక దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి.ఈ కార్యక్రమానికి హాజరైన డా. వివేక్ చెన్నూర్, ఎమ్మెల్యే సరోజ గడ్డం,కారెస్పాండెంట్, డా. బి.ఆర్. అంబేడ్కర్ విద్యాసంస్థలు శ్రీ వంశీ గడ్డం, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు, విశాకా ఇండస్ట్రీస్ జే.ఎం. డి. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, పునరుత్పాదక ఇంధన వనరులు భవిష్యత్తు తరాల కోసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. భారత్ ను గ్రీన్ ఎనర్జీ మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఆటమ్ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన ప్రశంసించారు. ఆటమ్ సోలార్ రూఫ్ ప్రత్యేకత ఏమిటంటే ం ఇది ఒకే సారి నాణ్యమైన రూఫింగ్ మెటీరియల్తో పాటు సౌరశక్తిని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు వీటి ఆధారంగా స్వయం సమృద్ధి సాధించగలిగే పునరుత్పాదక విద్యుత్తును వినియోగదారులకు అందిస్తాయి, దీనివల్ల విద్యుత్తు పై ఆధారపడకుండా, స్వచ్ఛమైన శక్తిని అందించవచ్చు. విశాకా ఇండస్ట్రీస్ తన ఆటమ్ శ్రేణి ఉత్పత్తుల ద్వారా పర్యావరణానికి మిత్రమైన పరిష్కారాలను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉంది. విశాకా ఇండస్ట్రీస్ భారతదేశంలో అగ్రగామి నిర్మాణ ఉత్పత్తుల సంస్థగా పేరు గడించింది. నూతన ఆవిష్కరణలు, నాణ్యతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణను సంస్థ ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. ఆటమ్ విభాగం ద్వారా సంస్థ సౌర శక్తి ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాలలో ప్రాధాన్యత కలిగిన పరిష్కారాలను అందిస్తోంది.



## కాకినాడలో జరుగు మాలల మహా రణభేరి సభను విజయవంతం చేయండి...

### మాల మహానాడు నాయకులు పిలుపు....

అమలాపురం వజ్ర భారతి ఏప్రిల్29:కాకినాడలో జరుగు మాలల మహా రణభేరి సభకు మాలలు తరలివచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు పిలుపు నిచ్చారు.మంగళవారం అమలాపురం గడియారం స్థంభం సెంటర్లో డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో మే 12 న కాకినాడ లో జరిగే మాల ల మహా రణభేరి చలో కాకినాడ కరపత్రంను మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు.ఇటీవల ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తూ ఆర్డినేన్స్ ఇచ్చిన నేపథ్యంలో సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ కు వ్యతిరరేఖం గా చట్ట బద్ధత లేని డేటా తో ఒన్ మాన్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ఆదారంగా చేసిన ఎస్సీ వర్గీకరణ చెల్లదని,నిరసనగా జరిగే సభకు పెద్ద ఎత్తున మాలలు కాకినాడ తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఎ కె భీమారావు,పెయ్యల పరశురాముడు,పెనుమాల చిట్టి బాబు,మట్టా వెంకటరావు,కాశి వెంకటరావు,ములపర్తి సత్యనారాయణ,జల్లి శ్రీనివాసరావు,సాధనాల శ్రీను,నక్కా కృష్ణ,నాతి శ్రీను,కొంకి వెంకట బాబ్జి,కుంచే బాబులు,ఊటాలా వెంకటేష్,మంగం నాగభూషణం,మోకా శ్రీను,పాము సత్యనారాయణ,సరెళ్ల రామకృష్ణ,గోసంగి సంపదరావు,రొక్కాల నాగేశ్వరరావు,బొంతు శ్రీను,నెల్లి దుర్గా ప్రసాద్,రేవు శ్రీను,మట్టా గగన వీరుడు,సాపే ధర్మ రాజు,పోతుముడి రవికుమార్,పోతుల సత్యనారాయణ,ఉబ్బన శ్రీను,సాపే రమేష్,మెండి డేవిడ్ అంబెడ్కర్ గెడ్డం విజయ్,చింతా సూరిబాబు,ముత్తా బత్తుల సత్య నారాయణ,అయితాబత్తుల సత్యనారాయణ,ములపర్తి కాశి మరియు మాలమహానాడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టాలి




పుట్టపర్తి,వజ్ర భారతి ఏప్రిల్ 29:–జిల్లాలో మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో, జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు,ఫారెస్ట్,ఎక్సైజ్ శాఖలతో జాయింటు ఆపరేషను నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమరవాణా చేసేవారికీ వేసే శిక్షలు గురించి,అందరికీ తెలిసేలా ఫ్లెక్సీలను ఏర్పాటుచేయాలన్నారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గంజాయి,ఇతరమత్తు పదార్థాల చెడు ప్రభావాలను ప్రజలకు వివరించాలన్నారు. విద్యా సంస్థలు వద్ద అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా,కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో మంచి ఈగల్ టీమ్ ని ప్రవేశపెట్టడం జరుగుతుందని,అందుకు సంబంధితశాఖ అధికారులు అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను రూపు మాపడమే ధ్యేయంగా,పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరుగకుండా,అన్ని శాఖలు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. లారీలు, బస్సులు, రైలు ద్వారా రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని,కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రవాణా చేస్తున్న వారితో పాటు వారి కుటుంబ నేపథ్యాన్ని పరిశీలిస్తున్నామని,కలెక్టర్ కు వివరించారు. అవసరమైన చోట స్నిఫర్ డాగ్స్, చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు.అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ,డిఈఓ కిష్టప్ప,డీఎస్పి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కొత్తపేట , వజ్రభారతి , ఏప్రిల్ 30:** ప్రతి గ్రామంలోనూ త్రాగునీటి సమస్యలు లేకుండా చేయాలననే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక కూటమి నేతల ఆధ్వర్యంలో శనివారం ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో 28.10 లక్షల లతో నూతనంగా నిర్మించనున్న ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అలాగే మోదుకూరు గ్రామంలో రూ 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నుండి ఎన్టీఆర్ కాలనీ వరకు సీసీ రోడ్డును,డ్రైనేజీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈ హామీలలో భాగంగా ఇంటింటికి తాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, నాణ్యమైన రోడ్లను, డ్రైనేజీలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధరణితో వచ్చిన నష్టాన్ని... కష్టాన్ని పూడ్చేందుకే కొత్త చట్టం తెచ్చాం

## ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది

ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా లేక ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...?

అనాలోచితంగా .... ఆర్భాటంగా ధరణిని తీసుకోచ్చారు

ధరణితో వచ్చిన నష్టాన్ని... కష్టాన్ని పూడ్చేందుకే కొత్త చట్టం తెచ్చాం

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు



నేలకొండపల్లి (ఖమ్మం) : ఏప్రిల్ 29 (వజ్ర భారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి) మొన్న వరంగల్ లో జరిగిన సభలో ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోంది అని మాట్లాడారు కేసీఆర్ ... ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా...! ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...? లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా...? ఎందుకు అని అడుగుతున్నాను అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి – 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం అనాలోచితంగా ... ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు. పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు. ఆ నష్టాన్ని , కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో.... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక... ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు, రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్లు తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు.

# ఘనంగా పూలే అంబేడ్కర్ జాతర

### విద్యయే బలమైన ఆయుధం పోరాటాల ద్వారానే సమూలమైన మార్పులు సాధ్యం

### ప్రొ:కాశీం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్



నల్గొండ జిల్లా వజ్ర భారతి న్యూస్ ఏప్రల్ 29 జిల్లా బ్యూరో బి.వి లక్ష్మి: .బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలే ఈ దేశంలోని బలహీన వర్గాలకు బలమైన ఆయుధాలని వాటి ద్వారానే సమసమానత్వం సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం అన్నారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని గడియారం చౌరస్తాలో పూలే అంబేద్కర్ జన జాతర బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. పోలే అంబేద్కర్ ఆనియులకు పూలమాలలు వేసి సభ ప్రారంభించారు.ఈ సభకు స్వాగతోపన్యాసం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున చేయగా, జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షత వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం పుట్టిన మహాత్మ జ్యోతిరావు పూలే అర్థం చేసుకున్నది ఏమిటంటే ఈ దేశంలో ఒక కులం ఏర్పడి ఉన్నది.ఈ దేశంలో బ్రాహ్మణీయ అధిపత్య వర్గాలు అంతరాలు సృష్టిస్తూ లబ్ధి పొందుతున్నారని ఈ వ్యవస్థను అర్థం చేసుకోలేనంత కాలం మనం మనుగడ సాధించలేమన్నారు. అంబేద్కర్ ఫూలే అనే మహనీయులు ఈ దేశ చరిత్రలో నిలిచిపోయారంటే వారు అభ్యసించిన విద్య మాత్రమేనని దాని ద్వారానే సమూలమైన మార్పులు సృష్టించబడతాయని నిరూపించారని వారన్నారు. విద్య లేకపోతే వివేకం లేదు వివేకం లేకపోతే చైతన్యం లేదు ఇవన్ని లేకపోవడంతోనే ఈ దేశంలో దళిత బహుజన వర్గాల పరిస్థితి దీనంగా ఉందని,విద్యను చైతన్యాన్ని పెంపొందించడం ద్వారా ఆ వైపు గా పోరాటం చేసినప్పుడే ఈ దేశంలో బలహీన వర్గాలకు హక్కులు దక్కుతాయని వారన్నారు.ఆ వైపుగా మహాత్మ జ్యోతిరావు పూలే తన సహచరి సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించి వారు పొందిన జ్ఞానాన్ని సమాజానికి అందించాలనే ఉద్దేశంతో అనేక అవమానాలు, అనేక ఆటంకాలను ఎదుర్కొని అదరక బెదరక ముందుకు సాగారు. ఈ దేశంలో దళిత బహుజన వర్గాలు పనిచేసుకుంటేనే పనితో పాటు విద్యను నేర్చుకోవాలని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.విద్యను క్రింది వర్గాలకు అందకుండా నేడున్న ప్రభుత్వాలు అంతరాలు సృష్టిస్తున్నాయని వారన్నారు. నేడు దేశంలో దళిత బహుజన వర్గాలు ఉన్నత విద్యను చదువుతున్న శాతం కేవలం 8% మాత్రమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం మూస దోరణిలో ఉందని మొత్తంగా మను ధర్మ శాస్త్రాన్ని మనువాదాన్ని పాఠ్యాంశాలుగా చేర్చడానికి కుటిల ప్రయత్నాలు చేస్తుంధన్నారు.మొత్తంగా చైతన్యవంతమైన సమాజాన్ని తిరోగమనం వైపు తీసుకపోయే ప్రయత్నం చేస్తుందన్నారు. విద్య వివేకం ఇవ్వాలని,విద్య చైతన్యం ఇవ్వాలని పూల అంబేడ్కర్ కోరుకున్నారు. ఇప్పుడున్న పాలకులు మాత్రం మూఢనమ్మకాలను ఆ శాస్త్రీయమైన అంశాలను చొప్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.పూలే జీవిత చరిత్రను అంబెడ్కర్ జీవిత చరిత్రను భగత్ సింగ్ జీవిత చరిత్రను చివరికి పూలే సినిమాను కూడా భరించడానికి పాలకులు సిద్ధంగా లేరన్నారు. దోపిడీకి పీడనలకు వ్యతిరేకమైన అనేక అంశాలను తొలగించుకుంటూ ఈ పాలకులు వస్తున్నారన్నారు. కాశ్మీర్ ఫైల్స్, రజాకార్ ఫైల్స్ వంటి సినిమాలు తీసి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సినిమా వస్తే సెన్సార్ చేసి విడుదల చేయమంటున్నారు ఇది ఎక్కడి న్యాయమన్నారు

పూలే అంబేద్కర్ భావజాలమే బడుగులకు మార్గం

సైలాబ్ బాబు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మతోన్మాద శక్తులు ఈ దేశంలో మనువాదాన్ని అడ్డం పెట్టుకొని పేట్రేగి పోతున్నాయని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైలాబ్ బాబు అన్నారు.ఈ దేశంలో బిజెపి పార్టీ వివక్షతలను పెంచి పోషిస్తుందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైలాబ్ బాబు అన్నారు. జ్యోతిరావు పూలే పురుషులతోపాటు మహిళలను సమానంగా చూడాలని సమసమానత్వాన్ని నెలకొల్పాలని ఆకాంక్షిస్తే,బిజెపి ప్రజాప్రతినిధులే ఈ దేశంలోని మహిళలపై అత్యాచారాలకు పాల్పడేవారిలో ముందంజలో ఉన్నారన్నారు. పూలే అంబేడ్కర్ ఆలోచనలను కనుమరుగు చేయడానికి బిజెపి పార్టీ ప్రయత్నం చేస్తుందన్నారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ,సమానమైన హక్కుల గురించి మాట్లాడడం బిజెపికి గిట్టడం లేదన్నారు.మనువాదాన్ని అణువణువున బిజెపి పార్టీ అమలు చేస్తుందన్నారు. అప్రమత్తంగా ఉంటూ ఉద్యమాలను నిర్మిస్తూ పూలే అంబేడ్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.పూలే అంబేడ్కర్ అడుగుజాడల్లో కెవిపిఎస్ కొనసాగుతుందని అన్నారు.ఏపూరి సోమన్న మహనీయుల ఆలోచన విధానాలను ఆటపాట మాట రూపంలో వ్యక్తీకరించారు. ఈ దేశంలో జ్ఞానం అందుకొని మన బలాన్ని పెంచుకొని ప్రజల్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, అనిత మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యాపకురాలు అనిత హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమం లో సామజిక ప్రజా, సంఘాల నాయకులు డా.రాజు, రిటైర్డ్ ఐఏఎస్ చోళ్ళేటి ప్రభాకర్,తాళ్లపల్లరవి, రుద్రాక్షి దుర్గయ్య వెంకటేశ్వర్లు, డీటీఫ్ వెంకులు,పాలడుగు ప్రభావతి, సాగర్, బకారం శ్రీను. దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న పందుల సైదులు మానుపటి బిక్షం, కత్తులు షణ్ముఖ్, సయ్యద్ హాశం కత్తుల జగన్, ఐతాగొని జనార్దన్, వైద్యులు సత్యనారాయణ,కొండమడుగు నర్సింహా గంజి మురళీదర్, చిట్యాల రాజు తెలంగామల్ల యాదగిరి అనిల్ రేమిడాల పరుశరాములు బొట్టు శివకుమార్ గాదె నర్సింహా బొల్లు రవీందర్.డైడా శ్రీను కొడిరేక మల్లన్న వంటెపాక కృష్ణ పెరిక విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

inted, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
ted at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU